



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 101 | ది.23-6-2024 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## ఏపీ సభాపతిగా అయ్యన్నపాత్రుడు ఏకగ్రీవ ఎన్నిక



**అమరావతి,జూన్ 22 (వార్తాప్రభ) :** నవ్యాంధ్రప్రదేశ్ 3వ శాసనసభా సభాపతిగా నర్సీపట్నం శాసనసభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అయ్యన్న పేరును ప్రొటెం స్పీకర్ బుచ్చయ్య చౌదరి ప్రకటించారు. నూతన స్పీకర్‌గా అయ్యన్న బాధ్యతలు స్వీకరించారు. ఆయనను ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ పక్షనేతలు గౌరవప్రదంగా సభాపతి స్థానంలో కూర్చోబెట్టారు. ఈ కార్యక్రమానికి వైసీపీ అధినేత జగన్ దూరంగా ఉన్నారు.

# అయ్యన్న ఇప్పటికీ ఫైర్ బ్రాండే



- తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక ముద్ర వేశారు
- మరో జన్మ ఉంటే తెలుగువాడిగానే పుడతా
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

అసెంబ్లీలో అత్యంత సీనియర్ సభ్యుల్లో అయ్యన్న పాత్రుడు ఒకరని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. స్పీకర్‌గా అయ్యన్న ఎన్నిక అనంతరం ఆయన మాట్లాడారు. అందరి ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నిక కావడం సంతోషమన్నారు. ఎన్టీఆర్ పిలుపుతో 25 ఏళ్ల వయసులో అయ్యన్నపాత్రుడు రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. 7 సార్లు ఎమ్మెల్యే, ఒకసారి ఎంపీగా ఎన్నికయ్యారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రిగా తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక ముద్ర వేశారని కొనియాడారు.

(ఇస్కా రాజేష్ బాబు)

**వెలగపూడి,జూన్ 22 (వార్తాప్రభ) :** ఏ పదవి ఇచ్చినా వన్నె తెచ్చారని పేర్కొన్నారు. 66 ఏళ్ల వయసు ఉన్నా అయ్యన్న ఇప్పటికీ ఫైర్ బ్రాండే. నీతి, నిజాయతీ, నిబద్ధతను పుణికి పుచ్చుకొని రాజకీయాలు చేశారు. గత ఐదేళ్లుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. ఆయనపై అనేక పోలీసు స్టేషన్లలో కేసులు పెట్టి వేధించారు. 23 కేసులు పెట్టినా రాజీలేని పోరాటం చేశారు. ఆయన చట్టసభకు రావడం అరుదైన గౌరవం. మనందరిపై పవిత్ర బాధ్యత ఉందని గుర్తుంచుకోవాలి. సమర్థంగా పనిచేస్తే గౌరవం దానంతట అదే వస్తుందన్నారు. ఎంతో పవిత్రమైన అసెంబ్లీని గత ప్రభుత్వం దెబ్బతీసింది. 23 మంది గెలిచి అసెంబ్లీకి వస్తే చాలా ఇబ్బంది పెట్టారు. నా కుటుంబం గురించి ఇష్టానుసారం మాట్లాడారు. మైకు ఇవ్వకుండా చేసి అవమానపరిచారు. సీఎంగానే అసెంబ్లీకి వస్తానని ఆరోజే గట్టిగా చెప్పా. కౌరవ సభకు రాను.. గౌరవ సభకే వస్తానని స్పష్టం చేశా. రాష్ట్రంలోని ఆడపడుచులను అవమానించారు. సోషల్‌మీడియాలో ఇష్టానుసారం పోస్టులు పెట్టారు. ప్రజలు అంతా గమనించి నన్ను గౌరవసభకు పంపారు. భవిష్యత్తులో ఏ ఆడబిడ్డకు అవమానం జరగకుండా చూడాలి. నా గౌరవాన్ని కాపాడిన ప్రజానీకానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. మరో జన్మ ఉంటే తెలుగువాడిగానే పుట్టాలి. తెలుగు గడ్డ రుణం తీర్చుకోవాలనేదే నా కోరిక' అని చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో సీఎం హోదాలో చంద్రబాబు తొలిసారి శనివారం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఎక్కడ తగ్గాలో.. ఎక్కడ నెగ్గాలో తెలిసిన వ్యక్తి పవన్ అని ప్రశంసల జల్లు కురిపించారు. పవన్‌ను అసెంబ్లీ గేటు తాకనీయబోమన్నారని, కానీ పవన్ పోటీ చేసిన 21 చోట్ల గెలిచారని చంద్రబాబు అన్నారు. గత ఐదేళ్లు తాను ఎంతో బాధపడ్డానని అన్నారు. గత ఐదేళ్లుగా శాసనసభలో జరిగిన సంఘటనలు చూసి బాధపడ్డానని అన్నారు. గత సభలో అసెంబ్లీని వాకౌట్ చేసేటప్పుడు చేసిన ప్రకటనను ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తు చేశారు. కౌరవ సభలో తాను ఉండబోనని, సీఎంగానే సభలో అడుగుపెడతానని చెప్పానని గుర్తుచేశారు. తన కుటుంబ సభ్యులపై వైసీపీ సభ్యులు అమర్యాదగా మాట్లాడారని చంద్రబాబు గుర్తుచేశారు. వైసీపీ పాలనలో ఎంతోమంది మహిళలు బాధపడ్డారని, గౌరవసభగా శాసనసభను నడిపిస్తానని ప్రజలకు మాట ఇచ్చానని, రాష్ట్రంలో ఆడబిడ్డలకు వైసీపీ పాలనలో జరిగిన అవమానం ఇంకెప్పుడూ ఈ సభలో జరగకూడదని చంద్రబాబు అన్నారు. తనకు మరో జన్మంటూ ఉంటే తెలుగువాడిగా పుట్టాలని కోరుకుంటున్నానని అన్నారు. అవతలి పార్టీ సభ్యులను ఎగతాళి చేయాల్సిన అవసరం లేదని చంద్రబాబు అన్నారు. వైసీపీ సభ్యులను సభలో గౌరవించాలని అన్నారు. గతంలో టీడీపీకి 23 సీట్లు వచ్చాయని ఎగతాళిగా మాట్లాడారని గుర్తుచేశారు.



**చట్ట సభల విలువ తెలిసిన వ్యక్తి అయ్యన్న :** ఈ సభలో హుందాతనంతో ముందుకు వెళ్లాలని, వెకిలితనం, వెకిలి మాటలకు ఇక స్వస్తి అని చంద్రబాబు స్పష్టం చేశారు. చట్ట సభలు విలువ తెలిసిన వ్యక్తి అయ్యన్న పాత్రుడని, ఆయన నాయకత్వంలో సభ హుందాతనం పెరుగుతుందని ఆశిస్తున్నట్టు చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రం అభివృద్ధి విషయానికి వస్తే రాజధాని కట్టాలని, అలాగే పోలవరం నిర్మాణంతో పాటు నదుల అనుసంధానం, పేదల అభివృద్ధి వంటి కార్య క్రమాలు ఈ సభలోనే చేపట్టాలని చంద్రబాబు ఆకాంక్షించారు. నేను శాసనసభలో సీనియర్ సభ్యుడిని. మొత్తం 16 సభలు జరగ్గా 9 సభల్లో ఉన్నాను. 9 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాను. నా జీవితంలో 15వ శాసనసభలో జరిగినట్లు ఎప్పుడూ జరగలేదు. సభ గౌరవాన్ని పెంచేలా సభ్యులు వ్యవహరించాలి. అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో సభ హుందాగా నడుస్తుందనే నమ్మకం ఉంది. రాజ్యాంగ స్ఫూర్తిని అయ్యన్న కాపాడతారని చంద్రబాబు అన్నారు.

**ఎక్కడ తగ్గాలో..ఎక్కడ గెలవాలో తెలిసిన వ్యక్తి పవన్ :** ఆనాడు 23 సీట్లు వస్తే దేవుడు రాసిన స్క్రిప్ట్ అని హేళన చేశారు. నేడు కూటమికి 164 సీట్లు వచ్చాయి..ఇది దేవుడు రాసిన స్క్రిప్ట్. పవన్‌ను అసెంబ్లీ గేటు కూడా తాకనీయమని విమర్శించారు. పోటీ చేసిన 21 స్థానాల్లో పార్టీని గెలిపించిన వ్యక్తి పవన్. ఎక్కడ తగ్గాలో..ఎక్కడ గెలవాలో తెలిసిన వ్యక్తి పవన్. వైసీపీ వైనాట్ 175 అని చెప్పి 11 సీట్లు తెచ్చుకున్న పరిస్థితిని చూశాం. నా జీవితంలో ఎప్పుడూ చూడని సభ 15వ శాసన సభ. 15వ శాసనసభను కౌరవసభగా మనం భావించాం. అత్యున్నత, గౌరవ ప్రదమైన సభగా 16వ సభను తీర్చిదిద్దాలని చంద్రబాబు అన్నారు.




## తాడేపల్లిలో నిర్మాణంలో ఉన్న వైసీపీ కార్యాలయం కూల్చివేత



**గుంటూరు,జూన్ 22 (వార్తాప్రభ) :** గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం సీతానగరంలో వైసీపీ కార్యాలయం కోసం అక్రమంగా నిర్మిస్తున్న భవనాన్ని అధికారులు కూల్చివేశారు. నీటి పారుదల శాఖ స్థలంలో పార్టీ కార్యాలయం నిర్మాణాన్ని చేపట్టారు. బోట్ యార్డుగా ఉపయోగిస్తున్న స్థలాన్ని తక్కువ లీజుతో వైసీపీ కార్యాలయం కోసం అప్పటి జగన్ సర్కార్ కట్టబెట్టింది. ఈ అక్రమ నిర్మాణంపై వైకాపాకు సీఆర్డీఏ నోటీసులు జారీ చేసింది. శనివారం ఉదయం అధికారులు కూల్చివేతలు చేపట్టారు.

**తాడేపల్లి వైసీపీ కార్యాలయం అసలు వాస్తవాలు..** ఇరిగేషన్ భూమిని ఆక్రమించి, అనధికారికంగా వైసీపీ కడుతున్న పార్టీ కార్యాలయ నిర్మాణాన్ని ఎంటీఎంసీ అధికారులు కూల్చివేశారు. అధికారం అండతో తాడేపల్లిలో 202/ఏ1 సర్వే నంబర్లోని 2 ఎకరాల ఇరిగేషన్ భూమిని పార్టీ కార్యాలయానికి జగన్ కేటాయించుకున్నారు. 2 ఎకరాల్లో భవనాలు కట్టి మిగిలిన 15 ఎకరాలు కొట్టేయడానికి వైసీపీ నేతలు ప్రణాళిక సిద్ధం చేశారు. స్థలం స్వాధీనానికి ఇరిగేషన్ శాఖ అంగీకారం లేదు. సీఆర్డీఏ, ఎంటీఎంఈ, రెవెన్యూ శాఖలు ఈ భూమిని వైసీపీకి హ్యాండోవర్ చేయలేదు. వైసీపీ కార్యాలయ నిర్మాణానికి కనీసం ప్లాన్ కోసం కూడా దరఖాస్తు చేయలేదు. నీటిపారుదల శాఖ భూమిని కబ్జా చేసి ఏ ఒక్క అనుమతి లేకుండా కార్యాలయ నిర్మాణం చేపట్టారు. వైసీపీ కబ్జాలపై టీడీపీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. కబ్జాలు, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని సీఆర్డీఏ, ఎంటీఎంసీ కమిషనర్లను కోరారు. దీంతో ఎంటీఎంసీ ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత చేపట్టారు.

## 24న అమరావతి సచివాలయంలో రాష్ట్ర మంత్రి మండలి సమావేశం

**అమరావతి,జూన్ 22 (వార్తాప్రభ) :** ఈనెల 24వ తేదీ సోమవారం ఉ.10 గం.లకు రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాకులోని మంత్రి మండలి సమావేశ హాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి మండలి సమావేశం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరగనుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ తెలిపారు.రాష్ట్ర మంత్రి మండలి సమావేశానికి సంబంధించిన అజెండా అంశాలకు సంబంధించిన సమాచారాన్ని ఈనెల 21వతేది సాయంత్రం 4గం.ల లోపు సమర్పించాలని ఇప్పటికే అన్ని శాఖల కార్యదర్శులకు సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు.

## 40,336 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు దస్త్రంపై తొలి సంతకం

- ప్రభుత్వ కార్యాలయాలకు దశల వారీగా సోలార్ విద్యుత్ కనెక్షన్లకు రెండో సంతకం
- పియం సూర్యఘర్ పథకంలో ఇంటింటికి మూడు కిలోవాట్ల సోలార్ విద్యుత్ అందించే కార్యక్రమానికి మూడో సంతకం
- రాష్ట్రంలో విద్యుత్ డిమాండు సరఫరాపై ప్రత్యేక దృష్టి సారిస్తాం
- దేశంలోనే ఆదర్శవంతమైన విద్యుత్ శాఖగా ఎపిని తీర్చిదిద్దుతాం
- విద్యుత్ సంస్కరణలకు ఆద్యుడు సియం చంద్రబాబు ఆయన తీసుకువచ్చినన్ని సంస్కరణలు దేశంలో మరెవరూ తీసుకురాలేదు
- రాష్ట్ర ఇంధన శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్



**అమరావతి,జూన్ 22 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా 40వేల 336 వ్యవసాయ విద్యుత్ కనక్షన్లు మంజూరు చేస్తూ రాష్ట్ర ఇంధన శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్ దస్త్రంపై తొలి సంతకం చేశారు.ఈమేరకు శనివారం అమరావతి రాష్ట్ర సచివాలయంలో ఆయన వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ఇంధనశాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈసందర్భంగా 40వేల 336 కొత్త వ్యవసాయ విద్యుత్ కనక్షన్లు మంజూరు చేస్తూ దస్త్రంపై తొలి సంతకం చేశారు.అలాగే ప్రభుత్వ కార్యాలయాలకు దశలవారీగా సోలార్ విద్యుత్ కనెక్షన్ల మంజూరుకు సంబంధించిన దస్త్రంపై రెండో సంతకం చేశారు.అదే విధంగా ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంలో ఇంటింటికి మూడు కిలోవాట్ల సోలార్ విద్యుత్ అందించే కార్యక్రమానికి సంబంధించిన దస్త్రంపై మూడో సంతకం చేశారు.అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ తనకు విద్యుత్ శాఖ మంత్రిగా అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు.రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన రీతిలో విద్యుత్ ను అందించేందుకు విద్యుత్ సరఫరా డిమాండులపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని స్పష్టం చేశారు.దేశంలో విద్యుత్ సంస్కరణలకు ఆద్యుడు చంద్రబాబు నాయుడని ఆయన తీసుకు వచ్చినన్ని విద్యుత్ సంస్కరణలు మరెవరూ తీసుకురాలేదని అన్నారు. దేశంలోనే ఉత్తమ విద్యుత్ శాఖగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖను తీర్చిదిద్దేందుకు అన్ని విధాలా ప్రయత్నం చేస్తానని విద్యుత్ శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.విద్యుత్ శాఖ అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేసి విద్యుత్ శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన రీతిలో సేవలు అందించే విధంగా పనిచేయాలని మంత్రి రవికుమార్ ఆకాంక్షించారు.గత ప్రభుత్వం విద్యుత్ శాఖను నిర్వీర్యం చేయడమే గాక 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారం మోపిందని ఆరోపించారు.ముఖ్యమంత్రి వర్యులతో చర్చించి

- 2లో






## వార్తాప్రభ - పంచాంగం

**ఆదివారము 23-6-2024**

1946 క్రోధి

శ్రీ క్రోధి నామ సంవత్సరం

ఉత్తరాయణం

జ్యేష్ఠ మాసం

కృష్ణ పక్షము, గ్రీష్మ ఋతువు

**ఆదివారము, జూన్ 23, 2024**

రాహుకాలం - 17:15 నుండి 18:54 వరకు

యమగండం - 12:19 నుండి 13:57 వరకు

అమృత ఘడియలు - 12:26 నుండి 13:58 వరకు

దుర్ముహూర్తం - 16:52 నుండి 17:44 వరకు

తిథి - విదియ 03:26 వరకు

నక్షత్రం - పూర్వాషాఢ 17:03 వరకు




వార్తాప్రభ తెలుగు దినపత్రిక క్లాసిఫైడ్స్

రోజుకు రూ.300/- మాత్రమే

మినిమం 1X6 నెలకు : రూ.1999/-

మరిన్ని వివరాలకు : 9347993188

- అమ్మకం
- అద్దెకు
- కంప్యూటర్
- ఫర్నీచర్స్
- స్థలం
- ఆటోమొబైల్స్
- కావలెను
- సర్వీసు


## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు పిల్లల వైపు నుంచి కొన్ని ప్రతికూల వార్తలను వింటారు. దీంతో మీ మనసులో బాధగా ఉంటుంది. ఈరోజు మీ జీవితంలో కొత్త కళను నేర్చుకోవాలి. ఇలా చేయకపోతే మీ మనసు గాయపడొచ్చు.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తమ పిల్లల భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతుంటే, ఈరోజు దాని నుండి ఉపశమనం పొందుతారు. ఈరోజు మీరు రాజకీయ రంగంలో అన్ని ప్రయత్నాలలో విజయం సాధిస్తారు.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు విలువైన వస్తువులు ఏమైనా దొంగిలించబడతాయనే భయం ఉంటుంది. ఈ సాయంత్రం, మీ పని ఏదైనా చాలా కాలంగా పెండింగ్‌లో ఉంటే, అది పూర్తి కావొచ్చు. ఇది మీ మనస్సును ఉల్లాసంగా ఉంచుతుంది.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తాము చేసే పనుల్లో శుభవార్తలు వింటారు. ఈరోజు వ్యాపారానికి అనుకూలమైన రోజు. మీ శ్రమకు తగిన ఫలితాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. పిల్లల బాధ్యతలు ఈరోజు నెరవేరుతాయి.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు సమాజంలో ప్రత్యేక గౌరవం పొందుతారు. ఇది మీ మనస్సును ఆహ్లాదాన్ని పెంచుతుంది. మరోవైపు శత్రువులు మిమ్మల్ని ఇబ్బంది పెట్టడానికి అన్ని ప్రయత్నాలు చేస్తారు.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఏదైనా చట్టపరమైన వివాదంలో చిక్కుకుంటే, మీ తెలివితేటలతో బయటపడొచ్చు. ఈరోజు మీరు వ్యాపార రంగంలో నిరంతర ప్రయత్నాల వల్ల స్వల్పకాలిక విజయాన్ని పొందుతారు.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు కుటుంబ జీవితంలో ఆనందంగా ఉంటుంది. ఏదైనా లావాదేవీల సమస్య చాలా రోజులుగా ఉంటే, అది ఈరోజు పరిష్కరించబడుతుంది. మీ చేతికి తగినంత డబ్బు లభిస్తుంది. దీంతో మీ మనస్సులో సంతోషంగా ఉంటుంది.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఆరోగ్య పరంగా కొన్ని సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి మీ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేయొద్దు. ఇది జరిగితే, వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. అధికారం మారిన వెంటనే మీ ఆరోగ్యం మెరుగుపడుతుంది.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు అత్తమామల నుంచి కూడా డబ్బు వచ్చే అవకాశాలున్నాయి. ఇది మీ మనసును సంతోషంగా ఉంచుతుంది. మీరు వ్యాపారం చేస్తే, ఈరోజు మీకు లాభాలొచ్చే అవకాశం ఉంది.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు అనేక లావాదేవీల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఎలాంటి వివాదాలకైనా దూరంగా ఉండాలి. ఎందుకంటే అది మీకు హాని కలిగిస్తుంది. ఈరోజు మీరు కుటుంబ, ఆర్థిక విషయాలలో విజయం సాధిస్తారు.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కొన్ని ప్రతికూల వార్తలు విని కొద్ది దూరం ప్రయాణం చేయాల్సి రావొచ్చు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలి. మీరు ఎలాంటి గొడవలకు దిగకుండా ఉండాలి. మీ మాటల సౌమ్యత ద్వారా అతి పెద్ద సమస్యలను కూడా క్షణంలో పరిష్కరించొచ్చు.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు పని విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. మీ వైవాహిక జీవితంలో ఏదైనా వివాదం ఉంటే, అది ఈరోజుతో ముగుస్తుంది. మతపరమైన ప్రాంతాలకు వెళ్లడం, శుభకార్యాలు చేయడం వల్ల ఈరోజు మీకు చాలా ఖర్చులవుతాయి.

# ఎనీ టైం ఎనీ ప్లేస్ మీ వెంటే మేము ఉంటాం



**విస్సన్నపేట,జూన్ 22 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో వైసీపీ పార్టీ ఓటమితో వైసిపి అభిమానుల కుటుంబాలపై కొందరు అత్యుత్సాహంతో దాడులు చేస్తున్నారని మండల వైసీపీ అధ్యక్షులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు. ప్రజల చేత ప్రజల కొరకు ప్రజలచే ఎన్నుకున్న ప్రజాస్వామ్య దేశంలో ఒకరిపై ఒకరు దాడులు చేయటం దురదృష్టకం అని కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ప్రతి వైసిపి కార్యకర్త వెంట తాముంటామని భరోసా ఇచ్చారు. మండలంలోని 11 గ్రామాల పరిధిలో ఒక కమిటీ ఏర్పాటు చేస్తూ 20 29 ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా అడుగులు వేసేందుకు ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు. వైసీపీ రథసారధి వైఎస్ జగన్మోహన రెడ్డి ఇవ్వగలిగిన హామీలనే మేనిఫెస్టోలో ప్రకటించడం జరిగింది అన్నారు. మండల ప్రజా పరిషత్ లో అవకతవకలు జరిగాయని చెప్పే విషయంలో వాస్తవాలు నిజనిర్ధారణ కమిటీ ద్వారా బయటికి వస్తాయన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి అత్యధిక కాలం ప్రతిపక్షంలోనే ఉన్నామని పోరాటాలు మాకు కొత్త కాదు అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే వ్యక్తి వైఎస్ జగన్మోహన రెడ్డి అని అతి త్వరలో మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేసి తిరువూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ నల్లగడ్డ స్వామి దాస్ సారధ్యంలో నూతన కార్యాచరణకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని చెప్పారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ దంపతులు వైస్ ఎంపీపీలు రెడ్డి శ్రీనివాసరావు గాజుల శ్రీనివాసరావు మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఎంఈఓ కార్యాలయాలకు మెంటెనెన్స్ గ్రాంట్ విడుదల చేయాలి

- మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్ కు ఎంఈవో-1 అసోసియేషన్ విజ్ఞప్తి



**విజయవాడ,జూన్ 22 (వార్తాప్రభ) :** మండల విద్యాశాఖ కార్యాలయాల నిర్వహణ గ్రాంట్ (ఎంఆర్సీ గ్రాంట్) ను విడుదల చేయాలని మండల విద్యాశాఖ అధికారులు-1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి రవి నాయక్ లు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మానవ వనరుల అభివృద్ధి శాఖామంత్రి నారా లోకేష్ కు లేఖ ద్వారా ప్రాతినిధ్యం చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం తెలిపారు. మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా నారా లోకేష్ పదవీ బాధ్యతలు స్వీకరించడం పట్ల ఎంఈవో-1 అసోసియేషన్ హర్షం వ్యక్తం చేస్తోందన్నారు. ఎంఈఓ కార్యాలయాల నిర్వహణకు ప్రతి ఏడాది ఎంఆర్సీ గ్రాంట్ సమగ్ర శిక్ష ద్వారా మంజూరు చేస్తారని, అయితే గత విద్యా సంవత్సరం 2023-24 నుండి నిర్వహణ గ్రాంట్స్ విడుదల చేయకపోవడంతో ఎంఈఓలు ఆర్థిక భారంతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఆఫీసు నిర్వహణకు సంబంధించిన విద్యుత్ ఛార్జీలు, ఇంటర్నెట్ చార్జీలు, స్టేషనరీ ఖర్చులతో పాటు వివిధ విద్యా కార్యక్రమాల నిర్వహణకు ఎంఈఓ లు స్వంత డబ్బులను వెచ్చించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఈ సమస్య ను విద్యామంత్రి దృష్టికి లేఖ ద్వారా ప్రాతినిధ్యం చేశామన్నా రు. విద్యావంతులైన,సమర్థత కలిగిన నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యా రంగం మరింత ప్రగతి పథంలో పయనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవించడం జరుగుతుందని రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం తెలిపారు.

# జగన్ దారిలోనే బాబు.. ఇలా చేయకుండా ఉండాల్సింది!



**విజయవాడ,జూన్ 22 (వార్తాప్రభ) :** అయితే.. నదుల పక్కన నిర్మాణాలు చేయడం చట్ట విరుద్ధమని పేర్కొంటూ.. జగన్ సర్కారు వచ్చిన తొలి వారంలోనే దీనిని కూల్చేసింది. వైసీపీ అధినేత జగన్ దారిలోనే టీడీపీ కూటమి పార్టీల ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా పయనిస్తున్నా రా? 2019లో అధికారంలోకి వచ్చిన జగన్.. కృష్ణానది ఒడ్డున నిర్మించిన ప్రజావేదికను కూల్చేశారు. ఇది ప్రభుత్వ ధనం రూ.8 కోట్లతో చేపట్టిన నిర్మాణం. ప్రజల తరఫున గళం వినిపించేందుకు.. అధికారులతో సమావేశాలు నిర్వహించుకునేందుకు చంద్రబాబు సర్కారు గతంలో నిర్మించింది. అందుకే దీనికి ప్రజావేదిక అని పేరు పెట్టింది. అయితే.. నదుల పక్కన నిర్మాణాలు చేయడం చట్ట విరుద్ధమని పేర్కొంటూ.. జగన్ సర్కారు వచ్చిన తొలి వారంలోనే దీనిని కూల్చేసింది. ఐఏఎస్, ఐపీఎస్‌లతో మీటింగ్ పెట్టి మరీ.. జగన్ దీనిని కూల్చేస్తున్నట్టు ప్రకటించిన గంటల వ్యవధిలోనే దీనిని నేలమట్టం చేశారు. దీంతో జగన్‌పై %-%విధ్వంసకారుడు%-% అనే ము ద్ర వేశారు. ఎన్నికల సమయంలోనూ ప్రచారం చేసుకున్నారు. కనీసం దీనిపై ప్రజల్లో చర్చ పెట్టలేదని.. గత ప్రభుత్వం నిర్మించిన నేపథ్యంలో అప్పటి అధికారులను వివరణ కూడా కోరలేదని అప్పట్లోనే.. చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. %-%కూల్చివేతలతో%-% జగన్ పాలన ప్రారంభించారని కూడా చంద్రబాబు సహా టీడీపీ నాయకులు దుయ్యబట్టా రు. ఈ మచ్చ ఎన్నికల వరకు సాగింది. అంతేకాదు.. ఆ శిధిలాలను కూడా.. తొలగించబోమని రెండు రోజుల కిందట చంద్రబాబు చెప్పుకొచ్చారు. విధ్వంస పాలనకు అది గుర్తుగా ఉండాలన్నారు. కట్ చేస్తే.. ఇప్పుడు చంద్రబాబు చేసింది కూడా అలానే ఉంది. అయితే.. అది ప్రజల అవసరాల కోసం.. నిబంధన లు తోసిపుచ్చి నిర్మించారనే విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు వైసీపీ కేంద్ర కార్యాలయాన్ని కూడా.. నిబంధ నల పేరుతోనే తొలగించారు. వాస్తవానికి అప్పట్లో చేసిన కూల్చివేత కంటే కూడా.. ఇప్పుడు చేసింది రాజకీయంగా తీవ్ర ఉద్రిక్తతలకు, వ్యక్తిగత కక్షలకు దారితీసే అవకాశం మెండుగా ఉందని అంటున్నారు పరిశీలకులు. ఒక పార్టీకి చెందిన కార్యాలయం అయినప్పుడు ముందుగా సదరు పార్టీని వివరణ కోరాలి. సంప్రదింపులు జరపాలి. ఎందుకంటే.. విజ్ఞత ఉన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అందరూ అంటున్నారు కనుక. పద్ధతైన ప్రభుత్వం వచ్చిందని డప్పు కొట్టుకుంటున్నారు కనుక. కానీ, ఇలాంటివి ఏమీ జరగలేదు. ఓ వారం పాటు టైం ఇస్తే..చంద్రబాబుకు కానీ.. ప్రభుత్వానికి కానీ, పోయేది ఏమీలేదు. అంతేకాదు.. ఈ నిర్మాణాన్ని కూడా.. విశాఖ రుషి కొండ నిర్మాణం మాదిరిగా మీడియాకు చూపించి.. ప్రజల్లో చర్చ పెట్టి... జగన్‌ను అక్రమార్కుడు అని మరో ముద్ర వేసిన తర్వాత.. కూల్చేయొచ్చు. లేదా.. న్యాయపరంగా చట్టపరంగా చర్యలు తీసుకోవచ్చు. కానీ.. విజ్ఞత ఉన్న ముఖ్యమంత్రి కూడా.. దారి తప్పేసి.. తన పాలనను కూడా కూల్చివేతలతోనే ప్రారంభించడం.. అందరినీ విస్మయానికి గురి చేస్తోంది. ఇలా అయితే.. ఈ రాష్ట్రం మున్ముందు.. రావణ కాష్టమే అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. రేపు వైసీపీ అధికారంలోకి రాదని గ్యారెంటీ ఏమైనా ఉందా? అప్పుటు టీడీపీ కార్యాలయాలకు.. నేతల ఇళ్లకు ముప్పు రాదా? ఒకరు తప్పు చేశారని.. చెబుతున్న మేధావులు.. విజ్ఞులు.. తాము కూడా.. అదే దారిలో నడుస్తూ.. తప్పులు చేస్తే.. రేపు ఇబ్బంది పడాల్సింది.. శాంతి భద్రతల సమస్యను ఎదుర్కొనాల్సింది.. ప్రజల న్న విషయాన్ని నాయకులు మరిచిపోతున్నారా? అనేది ప్రశ్న.

# 40,336 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరు దస్త్రంపై తొలి సంతకం

(మొదటి పేజీ తరువాయి)

అవసరాన్నిబట్టి విద్యుత్తు చార్జీల పెంపుదలపై నిర్ణయం తీసుకుంటామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్,ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి,బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్,బాపట్ల ఎమ్మెల్యే వి.నరేంద్ర వర్మ,పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్,పలువురు ఇతర ప్రజాప్రతినిధులు,ఇంధనశాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన సీనియర్ టిడిపి నాయకులు - ఎన్ టి వెంకటేశ్వరరావు



**విస్సన్నపేట,జూన్ 22 (వార్తాప్రభ) :** భారతదేశంలో మూడవ సూర్య దేవాలయం అయిన నరసాపురం శ్రీ సూర్య లక్ష్మీనారాయణ దేవాలయంలో సీనియర్ టిడిపి నాయకులు ఎన్ టి వెంకటేశ్వరరావు దంపతులు ఆయన పుట్టినరోజు సందర్భంగా వేద పండితుల ఆశీర్వాదాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశంలో కోణార్క్ అరసవెల్లి తర్వాత ఎన్టీఆర్ జిల్లా విసన్నపేట మండలం నరసాపురం గ్రామంలో మూడు కోట్ల రూపాయలతో ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు అలియాస్ బుద్దయ్య ఆలయాన్ని దాతల సహకారంతో నిర్మించటం సంతోషకరమన్నారు. ఆలయ నిర్మాణంలో తమ వంతు ఆర్థిక చేయూత అందిస్తామన్నారు. విధి వ్రాతను ఎవరు తప్పించలేరని నవ్యాంధ్ర మూడవ ముఖ్యమంత్రిగా అమరావతి రాజధానిగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జనరంజక పాలన అందించడానికి దేవుడు ఓటర్ల రూపంలో తమ ఆశీస్సుల అందించడం జరిగిందని ఆయన తెలియజేశారు.అదేవిధంగా తెలంగాణ నుండి ద్వారకా తిరుమల (చిన్న తిరుపతి) వెళ్లే భక్తులకు శ్రీ సూర్య లక్ష్మీనారాయణ దేవాలయ దర్శన%శీ% కూడా ప్రతి ఒక్క కుటుంబం భక్తితో కూడిన పర్యాటక స్థలంగా ప్రతి ఒక్కరి హృదయంలో కొలువుతీరి ఉండటం చూసినవారు పరిసర ప్రాంత వాసులకు ఆలయ గొప్పతనాన్ని ప్రతిష్టించిన ధ్వజస్తంభం మరియు అష్టలక్ష్మి లు దశావతారాలు నవగ్రహాలు శివయ్యకు పాలాభిషేకం చేస్తున్న గోమాత ,కృష్ణార్జునులు ,అయ్యప్ప ఆంజనేయుడు శ్రీ సూర్య లక్ష్మి నారాయణ విగ్రహాల గురించి కళ్ళకు కట్టినట్లుగా శిల్పుల నేర్పరితనం గురించి చెప్పటం ప్రత్యక్షంగా చూసేందుకు సుదూర ప్రాంతాల నుండి భక్తులు రావడం రాబోయే కాలంలో పెద్ద యాత్ర స్థలంగా అవుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో చైతన్య ఆర్థోకేర్ అధినేత డాక్టర్ చైతన్య సతీమణి సౌమ్య ఆయన కుమారుడు చైల్డ్ లీడర్ నిహాన్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లా శ్రీనివాస్ యాదవ్ ను కలిసి అభినందనలు తెలిపిన యనమదల రమేష్



**హనుమాన్ జంక్షన్,జూన్ 22 (వార్తాప్రభ) :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గా నియమితులైన పల్లా శ్రీనివాస్ యాదవ్ ని ఈ రోజు మర్యాదపూర్వకంగా కలిసి హనుమాన్ జంక్షన్ అభయాంజనేయ స్వామి చిత్రపటాన్ని అందజేసి కృతజ్ఞతలు తెలియజేసిన హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యనమదల రమేష్ . ఈ కార్యక్రమంలో యనమదల శ్రీనివాస్ (వాసు), దావులూరి కృష్ణమోహన్, బెజవాడ శ్రీనివాసరావు, పర్వతనేని దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాలు మానసిక ప్రశాంతతకు దోహదం చేస్తాయి

- సాయిబాబా దేవస్థానంలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ప్రత్యేక పూజలు



**శేరిలింగంపల్లి,జూన్ 22 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడ లో గల సాయి ఐశ్వర్య కాలనీ లోని సాయిబాబా దేవాలయంలో శనివారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి ప్రత్యేక అర్చనలు నిర్వహించి స్వామి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ భగవంతుడి ఆశీస్సులతో ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. ఆలయాలు మానసిక ప్రశాంతతకు ఎంతగానో దోహదపడతాయని,గచ్చిబౌలి డివిజన్ లో ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి ఎల్లప్పుడూ చేస్తానని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో సాయిబాబా ఆలయ చైర్మన్ నర్సింహా మూర్తి,అశోక్ రాజు,రమణి సాయి ఐశ్వర్య కాలనీ కమిటీ సభ్యులు, అమిత్ భరద్వాజ్,భాగ్య లక్ష్మి, రామ చంద్ర రావు,విజయ కుమార్,రమణి గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి సీనియర్ నాయకులు,నర్సింగ్ నాయక్ స్థానిక నేతలు,దేవాలయ కమిటీ సభ్యులు,భక్తులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక భావనను అలవర్చుకోవాలి : మాజీ ఏం.ఎల్ . ఏ.మల్లాది విష్ణు

- వైభవంగా శ్రీ సంతాన వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన ప్రథమ వార్షికోత్సవ వేడుకలు





**విజయవాడ, జూన్ 22 (వార్తాప్రభ) :** కలియుగ దైవం శ్రీ శ్రీనివాసుని భక్తి ప్రపత్తులతో పూజిస్తే.. కష్టాలన్నీ తొలగి పోయి సకల శుభాలు కలుగుతాయని వైసీపీ నగర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. వాంబేకాల నీలోని హెచ్ 3 బ్లాక్ నందు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ సంతాన వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన ప్రథమ వార్షికోత్సవ వేడుకలు శనివారం కన్నులపండువగా జరిగాయి. ఉదయం అశేష భక్తజన సందోహం సమక్షంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ వేడుకలలో మల్లాది విష్ణు పాల్గొని స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఇటువంటి కార్యక్రమాలతో ప్రజలలో ఆధ్యాత్మికత వెల్లివిరియడంతో పాటు.. ఐక్యత పెరుగుతుందని మల్లాది విష్ణు అన్నారు. దేవాలయాలలో నిర్మలమైన వాతావరణం, భగవద్ధ్యానం వంటివి మానసిక ప్రశాంతతను కలిగిస్తాయన్నారు. వేంకటేశుని దివ్య ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించారు. దేవస్థాన అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎలప్పుడూ ఉంటాయని వెల్లడించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను పూర్తిచేసిన ఆలయ కమిటీ సభ్యులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు వేణుగోపాల్, నాయకులు ఉమ్మడి వెంకట్రావు, మేడా రమేష్, నాళం బాబు, హనుమకొండ చలమేశ్వరరావు, అవుటుపల్లి నాగరాజు, పెన్నేరు మూర్తి కిరణ్, దానిపర్తి రాంబాబు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ మొర్రి పిచ్చయ్యను వరించిన అంతర్జాతీయ యోగా అవార్డు -2024



**గిద్దలూరు, జూన్ 22 (వార్తాప్రభ) :** ప్రకాశం జిల్లా,గిద్దలూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లిలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి. పిచ్చయ్యకు 10 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన వల్లూరి ఫౌండేషన్ సంస్థ వారు యోగా అవార్డు-2024 ను ప్రధానం చేశారు. అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి.పిచ్చయ్య యోగా గురించి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్య సమితిలో యోగా ప్రాము ఖ్యతను ప్రస్తావించి అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జూన్ 21వ తేదీ ని ప్రతిపాదించగా సాధారణ సభ్యత్వం గల దేశాలు ఆమోదించాయి. యోగా సాధనతో మనస్సు, శరీరం ఆరోగ్యంగా ఉంటాయి. యోగా మన దేశపు అతి ప్రాచీన ఆరోగ్య సూత్రం. జూన్ 21న ప్రపంచ వ్యాప్తంగా 10.వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించనున్నారు. యోగాతో పొందే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం గురించి అవగాహన పెంచడం ఈ రోజు లక్ష్యం. ఒత్తిడి, ఆందోళ, నిరాశను తగ్గించడానికి సహాయపడుతుంది. తాను పాఠశాలలో విద్యార్థుల యొక్క మానసిక ఒత్తిడిని తగ్గించడానికి యోగా సాధన చేయిస్తున్నట్లు తెలిపారు. అవార్డును తనకు ప్రధానం చేసిన సంస్థ అధ్యక్షులు శ్రీనివాస రాజుకు ధన్యవాదాలు తెలియజేశారు.

# తన దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలు పరిష్కరిస్తా..

- పార్టీ అభివృద్ధికి కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తా - కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి,జూన్ 22 (వార్తాప్రభ) :** హైదరనగర్ డివిజన్ లోని భాగ్యనగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులతో కాలనీలో ఉన్న పార్కులు,పార్కింగ్ మరియు మౌళికవసతుల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ భాగ్యనగర్ కాలనీ ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ సమస్యలపై కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు,సిఐ ఇతర అధికారులతో కలిసి ట్రాఫిక్ వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను అసోసియేషన్ సభ్యులు,స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి,ఇంచార్జ్ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం నేడు మనం చేసే పనులు రాబోయే తరాలకు మేలు జరిగేలా ఉండలని,నా దృష్టికి వచ్చే ప్రతి అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి ప్రజలకు మంచి జరిగేలా చూస్తానని తెలిపారు.గెలుపోటములకు అతీతంగా ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ,వారి సమస్యల పరిష్కారానికి తన వంతు ప్రయత్నం ఉంటుందని మరో సారి స్పష్టం చేసారు.పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఎల్లప్పుడు తాను ఉంటానని,రాష్ట్రంలో మన కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరిన నేపథ్యంలో శేరిలింగంపల్లి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకునే బాధ్యత తనదేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ కార్పొరేటర్లు భాను ప్రసాద్,జనకి రామరాజు,నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు,కున సత్యం గౌడ్,కావూరి ప్రసాద్,శ్రీనివాసరావు,కాలనీ అధ్యక్షులు దాస్,వేణు గోపాల్,పెద్దరవు,సైదేశ్వర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక చర్యలపై ప్రత్యేక డ్రైవ్.



**కూకట్పల్లి,జూన్ 22(వార్తాప్రభ):**చట్ట వ్యతిరేక చర్యలను నివారించడంలో భాగంగా శనివారం నాడు, బాలానగర్ డిసిపి కె.సురేష్ కుమార్,కూకట్ పల్లి ఏసిపి, శ్రీనివాస్ రావు,సిఐ కృష్ణమోహన్,తో కలిసి సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల వరకు కైతలాపూర్ గ్రౌండ్.కెపిహెచ్బి మెట్రో స్టేషన్, భాగ్యనగర్,కూకట్ పల్లి పిఎస్ పరిధిలో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తూ,చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న వారిని సమూలంగా నివారించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి,కె.పి.హెచ్.బి ఎస్.ఐ లు కానిస్టేబుల్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'రెవిట్ ఆర్కిటెక్చర్" పై అధ్యాపకులకు ముగిసిన శిక్షణ

**విజయవాడ, జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖ, సాంకేతిక విద్యా మరియు శిక్షణామండలి, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్, చెన్నై సంయుక్త అధ్వర్యంలో వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాలకు చెందిన సీమన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నందు ప్రభుత్వ పాలిటెక్నిక్ అధ్యాపకులకు" రెవిట్ ఆర్కిటెక్చర్" నందు వారం రోజులుగా నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యా జాయింట్ డైరెక్టర్



వి.పద్మారావు ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యా మరియు శిక్షణామండలి సెక్రటరీ కె.వీ రమణబాబు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వపాలిటెక్నిక్ సివిల్ విభాగం అధ్యాపకులకు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ప్రొఫెసర్ డా? దినేష్ కుమార్ అధ్వర్యంలో రెవిట్ ఆర్కిటెక్చర్, బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్, డాక్యుమెంటేషన్, రెండరింగ్ మరియు విజువలైజేషన్ తదితర సాంకేతిక అంశాలలో శిక్షణను అందించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యా జాయింట్ డైరెక్టర్ వి.పద్మారావు మాట్లడుతూ అధ్యాపకులు నిత్యం ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ విద్యార్థులకు అందించాలని అన్నారు. అధ్యాపకుల శిక్షణ కొరకు వివిఐటి కళాశాలలోని సీమన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నందు పూర్తిస్థాయి సాంకేతిక వనరులు అందుబాటులో ఉండటం వలన ఈ కేంద్రంను ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిఐటి అడ్మిన్ డీన్ డా ఎన్. కుమారస్వామీ. డైరెక్టర్ డా రావెల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# 24న ప్రజా ఫిర్యాదుల పరిష్కారం

## అదే రోజు డయల్ యువర్ కమిషనర్
## కమిషనర్ జే.వెంకటరావు వెల్లడి



**కాకినాడ జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 24వ తేదీ సోమవారం ఉదయం 9:30 కు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు తెలిపారు. పదిన్నర గంటల వరకు కార్పొరేషన్ కార్యాలయ ఫోన్ నెంబర్ 0884-2357800 కు సమస్యలు తెలియజేయవచ్చునన్నారు. అలాగే 10:30 నుంచి ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కోసం కాకినాడ నగర పాలక సంస్థ మీటింగ్ హాల్ లో నేరుగా వినతులు స్వీకరిస్తామన్నారు. డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు విచ్చేసి ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చునని కమిషనర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు.

# నాణ్యత ప్రమాణాలతో ఆహారం అందించాలి

## ■ మాజీ ఎంపీ గంగరాజు

**కాకినాడ, జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నాణ్యత ప్రమాలతో కూడిన ఆహారంను అందించి అందరి మన్ననలను పొందాలని మాజీ ఎంపీ, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గోకరాజు గంగరాజు అన్నారు శనివారం కాకినాడ శ్రీనగర్లో మధుస్ వెజిటేరియన్ రెస్టారెంట్ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగరాజు మాట్లాడుతూ ఆహార సంబంధించి వ్యాపార రంగంలో చాలా పోటీ ఉందని ఈ పోటీలో నాణ్యత ప్రమాణాలతో కూడిన ఆహారాన్ని అందించిన వారే నిలుస్తారని చెప్పారు. మధు రెస్టారెంట్ అటువంటి ప్రమాణాలు పాటించి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గంగరాజుకు మధుస్ అధినేత దేవు మధు వీరేష్ పుష్పగుచ్చనిచ్చి శాలువా కప్పి సన్మానించారు.



# టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం వల్లే భూగర్భ డ్రైనేజీ, ట్రాఫిక్ సమస్యలు

## ■ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ జిట్టా సునీల్ యాదవ్.



**కూకట్ పల్లి, జూన్ 22 (వార్తాప్రభ):**టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం వల్ల కూకట్ పల్లి నియోజకవర్గం లో డ్రైనేజ్ సమస్యలు మరియు ట్రాఫిక్ సమస్యలు, పార్కింగ్ సమస్యలు తలెత్తుతున్నాయని కూకట్ పల్లి యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ జిట్టా సునీల్ యాదవ్ ఆరోపించారు.ఈ మేరకు శనివారం కూకట్ పల్లి మూసాపేట్ టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంపై సునీల్ యాదవ్ ఫిర్యాదు చేశారు. కూకట్ పల్లి మున్సిపాలిటీ ఆఫీసులోని టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం వల్ల కూకట్పల్లి నియోజకవర్గం లో డ్రైనేజ్ సమస్యలు మరియు ట్రాఫిక్ సమస్యలు, పార్కింగ్ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. వీటన్నిటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు తమ విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన ఈ సమస్యలు తలెత్తుతున్నాయని ఆరోపించారు. పరిమితి మించి కూడా భవన నిర్మాణాలు చేస్తున్న కూడా టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం వలన సమస్యలు జట్టిలమవుతున్నాయన్నారు. 100 నుంచి 300 గజాలలో పరిమితికి మించి అంతస్తులు నిర్మిస్తున్న అందులో కనీసం పార్కింగ్ లేకున్నా నిబంధనలకు విరుద్ధంగా అంతస్తులు నిర్మిస్తున్నారన్నారు. ఇలా నిర్లక్ష్యం చేయడం వలన ప్రతి సంవత్సరం వర్షాకాలంలో డ్రైనేజ్ సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని తమ విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

# జిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన వినోద్ రావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**, కొత్తగూడెం బిజెపి పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు బిజెపి పార్టీ గుర్తుపై ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన తాండ్ర వినోద్ రావు పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని ప్రజలు ఇటీవలజరిగిన ఎన్నికల్లో ఎంతో ఆదరణ చూపినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు ప్రజా సమస్యల ఎజెండాగా పనిచేయాలని నిర్ణయించామని పెండింగ్ లో ఉన్న భద్రాద్రి కొత్తగూడెం లోని ఎయిర్పోర్ట్ పై సంబంధిత మంత్రులతో చర్చించటం జరిగిందని అన్నారు ఉమ్మడి జిల్లా అభివృద్దే ద్యేయంగా పనిచేయాలని మారుమూల గ్రామాలలో కూడా మమ్మల్ని ఆదరించినందుకు ఎంతో ఆనందంగా ఉందని ఏ పార్టీకైనా ప్రజా తీర్పే ముఖ్యమని రాబోయే జెడ్పిటిసి ఎంపిటీసీ పంచాయతీ ఎన్నికల్లో పార్టీలోని అందరు కార్యకర్తల నాయకుల సహకారంతో ఎక్కువ స్థానాలు గెలిచేలా పార్టీ బలోపేతం అయ్యేలా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు గొడుగు శ్రీధర్, చుంచుపల్లి మండల అధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు, గాంధీ పలు జిల్లా మండల నాయకులు కార్యకర్తలు బిజెపి అభిమానులుపాల్గొన్నారు.

# ఘనంగా తుమ్మలపల్లి పుట్టినరోజు వేడుకలు

**కంకిపాడు జూన్ 22 (వార్తా ప్రభ, ప్రతినిధి)**దస్తావేజు లేకర్ల వృత్తి పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు, మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ పుట్టినరోజు వేడుకలను కంకిపాడులో ఘనంగా నిర్వహించారు. కంకిపాడు మండలం అధికారులు, పలు పార్టీల ప్రజా ప్రతినిధులు, కార్యాలయం సిబ్బంది ఆయన కార్యాలయంలో కేకు కట్ చేసి, శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం ఇచ్చి





శుభాకాంక్షలు తెలియజేశారు. బ్రాహ్మణ సంఘం, నాయి బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు, కంకిపాడు మండలం డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు యలమంచిలి కిషోర్ బాబు, వేములపల్లి శ్రీనివాసరావు, ఆత్కూరి రఘురాం, ఆధ్వర్యంలో తుమ్మలపల్లి హరికృష్ణ చేత కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కంకిపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు రాజా, జయ ప్రకాష్, పులి శ్రీను, గోగినేని రమణ, పార్టీ కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు హరికృష్ణను శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైభవంగా శ్రీ వెంకటేశ్వర అలివేలు మంగ పద్మావతి సమేత కళ్యాణం





**వలిగొండ:జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ వెంకటేశ్వర అలివేలు మంగ పద్మావతి స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం అంకురార్పణ హోమం ధ్వజారోహణం గరుడ ముద్ద కార్యక్రమాలు నిర్వహించి అనంతరం వేద పండితుల చే స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా వాయిద్యాలతో జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి ప్రతి సంవత్సరం వెంకటాపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర పద్మావతి అలివేలుమంగ సమేత కళ్యాణం ఘనంగా నిర్వహించుకుంటామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి సల్వాది మోహన్ బాబు గ్రామ పెద్దలు కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి సుదర్శన్ నాగయ్య కొత్త రామచంద్రం రవీందర్ అర్చకులు ఆలయ సిబ్బంది గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# 35 సంవత్సరాల చరిత్రను తిరగ రాసిన ఘనుడు పులివర్తి నాని -సక్కూరి ధనుంజయ రెడ్డి



**చంద్రగిరి :జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి పులివర్తి నాని చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలుపొంది ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా టిడిపి నాయకులు సక్కూరి ధనుంజయ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సక్కూరి ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ వైసీపీకి కంచుకోటగా ఉన్న చంద్రగిరిలో టిడిపి జెండా ఎగరవేసిన ఘనత పులివర్తి నానికే దక్కుతుందని ఆయన అన్నారు. 35 సంవత్సరాల చరిత్రను తిరగ రాసిన మహోన్నత వ్యక్తి పులివర్తి నాని అని కొనియాడారు. చంద్రగిరిలో గత ప్రభుత్వంలో అరాచకాలు, దోపిడీలు పెరిగిపోయాయని వాటన్నిటినీ భరించలేక వైసీపీకి ప్రజలు తగిన రీతిలో గుణపాఠం చెప్పారని ఆయన తెలిపారు. వైసీపీ పాలన కౌరవసభలో అవమానపడ్డ ప్రతిపక్షాలు నేడు సీఎం చంద్రబాబు నాయుడు కూటమి పాలనలో అసెంబ్లీకి తిరిగి గౌరవాన్ని తీసుకొచ్చారని నేడు కూటమి పాలనతో ముఖ్యమంత్రి స్థాయిలో అడుగు పెట్టి , చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయడం వర్షించదగ్గ విషయమని అన్నారు. అత్యంత మెజారిటీతో కూటమి ఉమ్మడి ప్రభుత్వం పాలనలోకి వచ్చాక ప్రజలంతా దోపిడి ప్రభుత్వం నుండి బయటపడి హర్షం వ్యక్తం చేస్తున్నారని కొనియాడారు. అమరావతి రాజధానితో అనేక పరిశ్రమలు వస్తాయని, దీంతో రాష్ట్రం అభివృద్ధి పదంలో దూసుకుపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు . ఇచ్చిన హామీల ప్రకారం అనేక పథకాలను నెరవేరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు ఉమ్మడి ప్రభుత్వం నడిపించనున్నారన్నారు.

# ఎంతోమంది పాత్రికేయులకు ఓ గొప్ప కర్మాగారం విశాలాంధ్ర

## ■ సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం, విజయవాడ చుట్టుగుట్ట చంద్ర రాజేశ్వరరావు భవన్ లో ముప్పడ నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన విశాలాంధ్ర 72వ వార్షికోత్సవం సభలో ముఖ్య అతిథిగా లిసిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ విశాలాంధ్ర దినపత్రికలో మొదలైన నా ప్రయాణం నేడు నన్ను ఈ స్థాయిలో నిలబెట్టిదని,ఎంతో మంది పాత్రికేయులకు కర్మాగారం విశాలాంధ్ర,దేశ స్వాతంత్ర్యం,నిరంకుశత్వం నుండి ప్రజలను చైతన్యవంతం చేయడానికి స్థాపించచబడిన విశాలాంధ్ర 1952లో ఏర్పాటు చేసి,రాఘవాచారి, చంద్ర రాజేశ్వరరావు,లాంటి మహనుభావులు వారి ఆస్తులను సైతం ధారపోసి నడిపించుకున్నారు ఇలాంటి పత్రికకు మరింత ఆదరణ పొందాలని అన్నారు ఈ సందర్భంగా విశాలాంధ్ర దినపత్రికలో పనిచేస్తున్న పాత్రికేయులకు,చూస్తున్న ప్రజలకు విశాలాంధ్ర 72వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర కార్యదర్శి జల్లి విల్సన్, సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ,రామారావు, కోశాధికారి ఓబులేషు,దుర్గ భవాని,తదితరులు ఉన్నారు

# వరకట్న వేధింపులు తాళలేక యువతి మృతి



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ గ్రామపంచాయతీలో వరకట్న వేధింపులతో యువతి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాల బోయిన మానస,20.సూర్యాపేట జిల్లా నడిగూడెం బృందావనపురం గ్రామానికి చెందిన యువతికి లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ గ్రామానికి చెందిన సంతోష్ తో వివాహం జరిగింది. కొన్ని నెలల పాటు వీరి దాంపత్య జీవితం ప్రశాంతంగా సాగింది ఒక బాబు కూడా జన్మించాడు. సంవత్సరం తర్వాత అదనపు కట్నం కోసం వేధించడం ప్రారంభించడంతో యువతి శుక్రవారం రోజు పురుగుల మందు తాగింది స్పందించిన స్థానికులు కుటుంబీకులు ఆస్పత్రికి తరలించారు పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాదుకు మెరుగైన చికిత్స కోసం తీసుకు వెళుతుండగా మార్గ మధ్యలో మృతి చెందింది యువతి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు లక్ష్మీదేవిపల్లి ఎస్ఐ రమణారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు



**శేరిలింగంపల్లి,జూన్ 22 (వార్తాప్రభ):**శిల్పారామం అంధాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం ఎస్ ఎల్ బి కూచిపూడి కళా నిలయం గురువర్యులు డాక్టర్ వినీలారావు శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. ఝుమ్ ఝుమ్ తనన, బ్రహ్మాంజలి,రుక్మిణి ప్రవేశ దరువు,కొలువైతివారంగా సాయి,జావళి,ధనుశ్రీ తిల్లాన , దశావతర శబ్దం, నారాయణీయం,భో శంభో, ఫ్యూషన్ మ్యూజిక్ మొదలైన అంశాలను ఉష రాణి,ప్రవల్లిక, ఇందు సహస్ర,మోక్ష, మనస్విని,మహాలక్ష్మి,శిరీష, గౌతమీ,అనన్య,వైష్ణవి,శ్రీనిధి, రితిక,కిన్నెరా మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# రైతు సంక్షేమమే తెలుగుదేశం ప్రభుత్వం లక్ష్యం

**కంకిపాడు జూన్ 22 (వార్తా ప్రభ,ప్రతినిధి)**రైతు సంక్షేమమే లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తుందని పెనమలూరు నియోజకవర్గం శాసనసభ్యులు బోడె ప్రసాద్ అన్నారు. మండలంలోని కోలవెన్ను గ్రామ శివారు ప్రాంతమైన కోమటిగుంట గ్రామంలో ఫర్ పౌర్ణమి పురస్కరించుకొని రైతులు దుక్కు దున్ని విత్తనాలు నాటి ఏరువాక కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బోడె భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బోడే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆర్బికి కేంద్రాలను పెట్టి రైతులను దగా చేసి, కొనుగోలు చేసిన ధాన్యానికి గిట్టుబాటు ధర కూడా కల్పించకుండా, కనీసం కొన్న ధాన్యానికి కూడా డబ్బులు చెల్లించలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు మండల వ్యవసాయ శాఖ అధికారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## ఈవీఎంల ట్యాంపరింగ్... వైసీపీకే బూమరాంగ్ ?

ఈవీఎంలను ట్యాంపరింగ్ చేశారు అన్న వాదన అర్ధ రహితం అనే అంతా అంటున్నారు. ఈ దేశంలో అనేక ఎన్నికల నుంచి ఈవీఎంలను వాడుతున్నారు. ఈవీఎంల ఫలితాలతో అధికారాలను దక్కించుకున్న వారే ఓడితే వాటి మీద నెపం నెట్టేస్తున్నారు. ఈవీఎంలను ప్రభావితం చేసే నెట్ వర్క్ లేదని వాటికి ఏ రకమైన ఇంటర్నెట్ యాక్సెస్ కానీ ఏ రకమైన రిసీవింగ్ టెక్నాలజీ కానీ లేదని చెబుతున్నా అదే వాదన చేస్తూ తమ ఓటమి నుంచి తప్పించుకోవాలని చూస్తున్నారు. ఏపీలో చూస్తే వైసీపీ అదే వాదన వినిపిస్తోంది. ఈవీఎంల వల్లనే ఓటమి పాలు అయ్యామని అధినేత జగన్ నుంచి అంతా అంటున్నారు జగన్ అయితే బ్యాలెట్ పేపరే బెటర్ అని ట్వీట్ కూడా చేశారు. మొత్తం మీద చూస్తే ఈవీఎంల టాంపరింగ్ మీద డిస్కషన్ జరుగుతున్నా జనాల్లో మాత్రం సరైన రెస్పాన్స్ లేదు. ఎందుకంటే వారు ఎవరికి ఓట్లు వేశారో తెలుసు కాబట్టి. ఇక ఈవీఎంల ట్యాంపరింగ్ అనుకుంటే వైసీపీకి నాలుగు ఎంపీ సీట్లు ఎలా దక్కుతాయని ప్రశ్నిస్తున్నారు. అలాగే 11 ఎమ్మెల్యే సీట్లు కూడా వచ్చేవి కావు కదా అని కూడా అంటున్నారు. ఈవీఎంల ట్యాంపరింగ్ లేదు అని చెప్పడానికి ఒక నిఖార్సు అయిన ఉదాహరణను ముందుకు తెస్తున్నారు. అదేంటి అంటే తిరుపతి లోక్ సభ ఫలితం. అక్కడ టోటల్ గా పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సీట్లలోనూ వైసీపీ ఓడింది. కూటమి అభ్యర్ధులే విజయం సాధించారు. కానీ ఎంపీ ఎన్నికల్లో మాత్రం వైసీపీ అభ్యర్థి గురుమూర్తి గెలిచారు. ఆయన పదిహేను శాతం మెజారిటీతో విన్ అయ్యారు. మరి ఇదెలా సాధ్యమైంది అని అంటున్నారు. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేస్తే ఈ సీటు వైసీపీకి కాకుండా కూటమికి ఇచ్చేవారు కదా అని అంటున్నారు. మరి ఇక్కడే ఫలితాలు కరెక్ట్ గానే వచ్చాయన్న సత్యం బోధపడుతోంది అని అంటున్నారు. అదే విధంగా వైసీపీ గెలిచిన మిగిలిన మూడు ఎంపీ సీట్లలోనూ మెజారిటీ ఎమ్మెల్యేలు ఆ పార్టీ నుంచి గెలవలేదు అన్న సంగతిని గుర్తు చేస్తున్నారు. అరకు ఎస్టీ రిజర్వ్ లోక్ సభ సీటు చూస్తే అక్కడ ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో కేవలం రెండు చోట్ల మాత్రమే వైసీపీ గెలిచింది. అయినా కూడా ఎంపీ సీటు వైసీపీ పరం అయింది. అలాగే కడప విషయం తీసుకుంటే అక్కడా ఎమ్మెల్యే సీట్లలో కూటమి అభ్యర్థులే మెజారిటీ సాధించారు. కానీ ఎంపీ సీటు వైసీపీకి దక్కింది. ఇదే తీరున రాజంపేట లోక్ సభ సీటు కూడా ఉంది. ఇలా చూస్తే ఈవీఎంల ట్యాంపరింగ్ అన్నది ఒక అర్ధరహితమైన వాదనగానే చెబుతున్నారు. ఈసారి ఎన్నికల్లో భారీ మెజారిటీలు కూటమి అభ్యర్థులకు రావడానికి కారణం వారంతా కసిగా పనిచేశారని అంటున్నారు. అంతే కాదు జనసేన ఓట్ల శాతం ఈసారి కొన్ని జిల్లాలలో ఆరు నుంచి పదిహేను శాతం పైగా పెరిగింది అని గుర్తు చేస్తున్నారు. గోదావరి ఉత్తరాంధ్రాలలో అయితే అది ఏకంగా పద్దెనిమిది శాతంగా కూడా పెరిగింది అని అంటున్నారు. అలా జనసేన ఓట్లు అన్నీ కూటమికి సజావుగా బదిలీ అయ్యాయి. టీడీపీ ఓటు బ్యాంకు గతసారి నలభై శాతం ఉంటే అది ఈసారి 45 శాతంగా పెరిగింది. బీజేపీ ఓటు బ్యాంక్ కూడా గతసారి వైసీపీకి మళ్ళిందని ఇపుడు వెనక్కి వచ్చిందని దాంతో కూటమి ఓట్లు అన్నీ కలిస్తేనే 56 శాతం పైగా ఓటు షేర్ వచ్చిందని దాని ఫలితమే భారీ మెజారిటీలు అని అంటున్నారు. మరో వైపు చూస్తే ఈవీఎంల ట్యాంపరింగ్ అన్న దానిని వైసీపీ నేతలే నమ్మడం లేదు. అమలాపురం ఎంపీగా పోటీ చేసి ఓటమి పాలు అయిన రాపాక వర ప్రసాదరావు అయితే ఈవీఎంల మీద నెపం నెట్టడం శుద్ధ తప్పు అని ఖండించారు. మూడు పార్టీలు కలిశాయి. భారీగా ఓట్లు వారికి పడ్డాయి. అందుచేతనే వైసీపీ ఓడింది అని ఆయన విశ్లేషించారు. మరి కళ్ల ముందు వివరాలు ఇలా ఉంటే ఈవీఎల మీద తప్పు చూపిస్తూ ఆత్మ వంచన చేసుకోవడం వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువగా ఉంటుందని అంటున్నారు.

## డయేరియాతో బాధపడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

**అనంతపురం జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అనంతపురం జిల్లాలో డయేరియాతో ఏ ఒక్కరూ బాధపడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లో డయేరియాపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనలను అనుసరించి ఆయా శాఖల జిల్లా అధికారులు వారి శాఖల పరిధిలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలన్నారు

## ముత్యాల్లాంటి పలుకులు



సహజమే పొరపాట్లు
దిద్దుకుంటే మేలు
పనికిరాని అలవాట్లు
మానుకుంటే చాలు
బ్రతుకులో ఆటుపోట్లు
తట్టుకుంటే గెలుపు
జీవితమంటే పాట్లు
అధిగమిస్తే మలుపు
మాటలతో తూట్లు
మనసులకు పొడవరాదు
విష సర్పమై కాట్లు
బ్రతుకులకు వేయరాదు
వట్టిగా చీవాట్లు
ఎప్పుడూ పెట్టరాదు
అజ్ఞానం చీకట్లు
చెంతకు చేరరాదు

**-గద్వాల సోమన్న**
9966414580

## బోడిగానిదొడ్డి గ్రామస్తులకు నష్టపరిహారం అందించేందుకు చర్యలు



**అనంతపురం జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జాతీయ రహదారి 544డి కి సంబంధించి ఎన్ హెచ్ఏఐ చట్టం ప్రకారం బోడిగానిదొడ్డి గ్రామస్తులకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అనంత పురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్. వి సంబంధిత అధికారు లను ఆదేశిం చారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లో జాతీయ రహదారి 544 డికి సంబంధించి బుక్కరాయసముద్రం మండలం బోడిగానిదొడ్డి గ్రామం లో భూ నష్టపరిహారం పంపిణీపై ఆర్బిట్రేషన్ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.

# పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యం

- సార్వత్రిక ఎన్నికల్లోపోతిన వెంకటేశ్వరావు ఇచ్చిన సలహాలు అమూల్యమైనవి
- విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ, జూన్ 22 :(వార్తా ప్రభ (ప్రతినిధి)** పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నానని విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి పేర్కొన్నారు. దూది ఫ్యాక్టరీ సమీపాన ఉన్న భాజపా నేత పోతిన వెంకటేశ్వరావు స్వగృహానికి శుక్రవారం రాత్రి విచ్చేసి మర్యాదపూర్వకంగా వారి కుటుంబ సభ్యులను కలిశారు. తొలుత సుజనా



చౌదరికి పోతిన వెంకటేశ్వరావు తో పాటు వారి అభిమానులు పెద్ద ఎత్తున పుష్పాలతో ఘన స్వాగతం పలికారు. లక్ష ఐదు వేల ఓట్లు తనకు లభించాయని, వారితోపాటు తనకు పడని సుమారు 65 వేల ఓటర్లతోనూ మెప్పు పొంది వారి మన్ననలు పొందుతానని వెల్లడించారు. వెంకటేశ్వరరావు ఇచ్చిన అమూల్యమైన సలహాలు తన విజయానికి దోహదం చేశాయని స్పష్టం చేశారు అరాచక పాలన కి స్వస్తి చెప్పిన తీరును ఆయన గుర్తు చేస్తూ పశ్చిమ ప్రజల సంక్షేమానికి పాటుపతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్భాజాపా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, పోతిన అచ్యుతరావు పోతిన బేసు, కార్పొరేటర్లు ఉమ్మడి చంటి బుల్లా విజయకుమార్, బొమ్మసాని సుబ్బారావు,పాలేటి మోహనరావు , అబ్దుల్ ఖాదర్ కొలపల్లి గణేష్, పోతిన హనుమంతరావు,పట్నాల హరిబాబు, సాయిరాం, బొగవల్లి శ్రీధర్ బెవర్ సూర్యనారాయణ ఎన్డీఏనాయకులు. బొమ్మసాని సుబ్బారావు, అబ్దుల్ ఖాదర్, సలీం, కొయ్యా ప్రసాద్ రెడ్డి, ఉమ్మడి చంటి, బుల్లా విజయ్ కుమార్, పట్నాల హరిబాబు, మరూపిల్ల తిరుమలేష్, పైల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సినీ దర్శకులు సందీప్ రాజ్ జన్మదినోత్సవ వేడుక

### - అన్నార్తులకు అన్నసంతర్పణ



**విజయవాడ, జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మొట్టమొదటి ప్రయత్నంలోనే కలర్ ఫొటో సినిమాకు దర్శకత్వం వహించి ఉత్తమ చిత్రంగా ఎంపికై జాతీయస్థాయిలో గుర్తింపును పొంది భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న నవతరం "సినీ దర్శకులు" అంగిరేకుల సందీప్ రాజ్ యాదవ్ జన్మదినోత్సవ వేడుకలు శుక్రవారం విజయవాడలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అన్నార్తులకు, అనాధలకు బి.సి. నేత అంగిరేకుల రామ రాజు యాదవ్ అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంపై మార్కాపురంకు చెందిన ఏ.పీ. హైకోర్టు అడ్వకేటు పిన్నిక నాగార్జున ప్రసాద్ యాదవ్ సంతోషం వ్యక్తం చేస్తూ.. సినీ దర్శకులు అంగిరేకుల సందీప్ రాజ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా బి.సి. సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి పిన్నిక లక్ష్మీప్రసాద్ ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయినందుకు ఒకింత బాధపడుతున్నానని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బి.సి. నేత అంగిరేకుల రామ రాజు మరియు వారి కుమారుడు సినీ దర్శకులు అంగిరేకుల సందీప్ రాజ్‌లకు అభినందనలు తెలియజేస్తూ.. అంగిరేకుల సందీప్ రాజ్ జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్న వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

# ఇంద్రకీలాద్రి గిరిప్రదక్షణలో పాల్గొన్న వేలాదిమంది భక్తులు

- హిందూ ధర్మ ప్రచార రథానికి బ్రహ్మరథం పట్టిన నగరవాసులు



**విజయవాడ పశ్చిమ జూన్ 22 :(వార్తా ప్రభ (ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో శనివారం పౌర్ణమి సందర్భముగా ఉదయం లోకకళ్యాణార్థం, భక్త జనశ్రేయస్సు కొరకు మరియు ధర్మప్రచారం నిమిత్తం వేదపండితుల మంత్రోచ్చరణలు, అమ్మవారి నామ స్మరణలు, మంగళ వాయిద్యముల నడుమ శ్రీ కామధేను అమ్మవారి ఆలయం(ఘాట్ రోడ్ ఎంట్రన్స్ వద్ద) వద్ద శ్రీ స్వామి, అమ్మవార్లుకు ఆలయ వైదిక సిబ్బందితో శనివారం ఉదయం 5.55 గంటలకు శాస్త్రోక్తముగా పూజలు నిర్విహించి, ఆలయ ఈవో





కె ఎస్ రామరావు కొబ్బరి కాయ కొట్టి గిరిప్రదక్షిణ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు విశేషముగా పాల్గొన్నారు. గిరిప్రదక్షిణ కార్యక్రమము శ్రీ కామధేను అమ్మవారి ఆలయము, కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార, కబేలా, పాల ఫ్యాక్టరీ, చిట్టి నగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి, ఘాట్ రోడ్ మీదుగా డప్పులు, బేతాల నృత్యములు తదితర సాంస్కృతిక కార్యక్రమముల నడుమ తిరిగి ఆలయమునకు చేరుకున్నారు. గిరిప్రదక్షిణ మార్గము నందు భక్తులు ప్రచార రథము లో కొలువై ఉన్న శ్రీ అమ్మవారు, స్వామి వార్లకు భక్తిశ్రద్ధలతో పూలు, పండ్లు, కొబ్బరికాయ లు సమర్పించి, పూజలు చేసి, అమ్మవారిని, స్వామి వారిని ప్రార్థించి, అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. అమ్మవారి శిఖరం చుట్టూ పౌర్ణమి రోజున నిర్వహించే గిరి ప్రదక్షిణ చేస్తే భక్తుల కోరికలు త్వరగా తీరుతాయని ప్రతీతి అందువల్ల శనివారం జరిగిన గిరిప్రదక్షణలో వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

# మూడు పతకాలు సాధించిన పి.తేజేష్ ను అభినందించిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ పశ్చిమ జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇటీవల న్యూజిలాండ్ లో జరిగిన వరల్డ్ స్కేట్ ఓషియానియా ఆర్టిస్టిక్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ లో వరుసగా బంగారు,వెండి, రజతం పతకాలు సాధించిన పి.తేజేష్ ను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అభినందించారు. అలాగే పి.తేజేష్ అభిరుచి తెలుసుకుని ఆ రంగంలో ప్రోత్సహించినందుకు తండ్రి బాలసుబ్రహ్మణ్యాన్ని ప్రశంసించారు. విజయవాడ అరండల్ పేటకి చెందిన పి.తేజేష్ వరల్డ్ స్కేట్ ఓషియానియా ఆర్టిస్టిక్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ లో గెలుపొందిన విషయం తెలుసుకుని గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాయలం, ఎన్టీఆర్ భవన్ కి ఆహ్వానించారు. ఈ ఛాంపియన్షిప్ లో ఇన్ లైన్ ఫ్రీ స్కేటింగ్ లో బంగారు పతకం, సోలో డ్యాన్స్ స్కేటింగ్ లో వెండి పతకం, ఫ్రీ స్కేటింగ్ లో రజత పతకం సాధించటం జరిగింది. తనని అభినందించిన ఎంపి కేశినేని శివనాథ్ కి పి.తేజేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆఫ్ కృష్ణజిల్లా ఛైర్మన్ డాక్టర్ డి.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



# కేంద్రమంత్రి, ఎమ్మెల్యేలకు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అల్పాహార విందు



**విజయవాడ పశ్చిమ జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ శనివారం ఉదయం అల్పాహార విందుకు కేంద్ర విమానాయన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ను ఆహ్వానించారు. గురునానక్ కాలనీ లోని తన నివాసంలో కేశినేని శివనాథ్ ఏర్పాటు చేసిన అల్పాహార విందుకు విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ , గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము , టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఇండియన్ క్రికెటర్ కె.ఎస్.భరత్ కూడా హాజరయ్యారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడికి పుష్పగుచ్ఛం అందించి ఎంపి కేశినేని శివనాథ్ స్వాగతం పలికారు. అలాగే శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు పార్టీ గెలుపుకి కృషి చేసిన నాయకులకి అభినందనలు తెలిపారు. టిడిపి నేతలతో కాసేపు స్థానిక రాజకీయాలు మాట్లాడారు. అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ కార్యాలయానికి కూడా రావటం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో విజయవాడ మాజీ మేయర్ కోనేరు శ్రీధర్, రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ, 4వ వార్డ్ కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు , పారిశ్రామిక వేత్త సుధాకర్ , కరణం మోహనరావు , కొల్లూరి రవిబాబు పాల్గొన్నారు.

# డిజిపి ద్వారకా తిరుమల రావు ని మర్యాద పూర్వకంగా కలిసిన ఏపీడబ్ల్యూజే ఎఫ్ నాయకులు



**విజయవాడ పశ్చిమ జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సాహిత్యాభిమాని, కార్టూన్ ఇష్టులు, వివాద రహితులు, మంచి మనిషి, ఆంధ్రప్రదేశ్ పోలీస్ బాస్, నూతన డీజీపీ ద్వారకా తిరుమలరావు ని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యుజేఎఫ్), నవ్యాంధ్ర రచయితల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, అభినందనలు తెలియజేశారు. పుష్పగుచ్ఛానికి బదులుగా వినూత్నంగా 'మాట' పై ప్రసిద్ధ కవి చిన్ని నారాయణరావు రాసిన దీర్ఘకావ్యాన్ని, నవమల్లెతీగ తాజా సంచికను డీజీపీకి అందజేశారు. డీజీపీని కలిసిన వారిలో ఏపీడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు, నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ, ఫెడరేషన్ నాయకులు సురేష్ బాబు కుర్రా, వై.డి.ఆనంద్ వున్నారు. ద్వారకా తిరుమలరావు సారధ్యంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు విలసిల్లుతాయని ఆశిద్దాం మన్నారు.

# శ్రీవారి ఆలయంలో రెండోరోజు భక్తిశ్రద్ధలతో త్రయోదశి బ్రహ్మోత్సవాలు



**విజయవాడ పశ్చిమ జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చిట్టినగర్ లో వేంచేసి ఉన్న శ్రీ పద్మావతి గోదాదేవి సమేత గరూఢచల స్థిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీవారి త్రయోదశ బ్రహ్మోత్సవాలు సందర్భంగా ది శనివారం రెండోవ రోజున భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయము స్వామివారికి విశ్వక్సేన పూజ, పుణ్యాహావాచము, అగ్ని ప్రతిష్ట, నవకుంబ స్థాపన ధ్వజారోహణ కార్యకమములు అలాగే సాయంత్రము నిత్యహెూమము, బలిహారణాదులు, అష్టాక్షరీ హెూమము, నవగ్రహ ఆరాధన మరియు హెూమము కార్యక్రమాలు



జరుపబడిన్నవి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిల్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు (న్యాయవాది), ఉపాధ్యక్షులు బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి పొట్నూరి రాజా, కార్యవర్గ సభ్యులు పోతిన బేసి కంటేటేశ్వరుడు, శ్రీమతి తమ్మిన సూర్యకుమారి, మజ్జి శ్రీనివాసరావు, కామందుల నరసింహారావు, పోతిన వెంకట ధర్మారావు, పిళ్లా విజయకుమార్, బేవర సాయి సుధాకర్, గూడేల రామకృష్ణ (ఆర్ కే) తదితరులు పాల్గొన్నారు

# ఆంజనేయ స్వామికి ఘనంగా ప్రత్యేక పూజలు

**మడకశిర జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీసత్యసాయి జిల్లా గుడిబండ మండలం బైరేపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామికి గ్రామస్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి హాజరయ్యారు. ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేయించారు. అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## శనివారం జి ఎన్ ఆర్ ఎం సి హై స్కూల్లో బుక్స్ కిడ్స్ పంపిణీ చేసిన శాసనసభ్యులు ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యార్థులను విద్యలో రాణించే విధంగా కృషి చేయాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయుల మీద ఉందని పశ్చిమ ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ సుజన చౌదరి స్పష్టం చేశారు. ప్రభుత్వం పాఠశాలల లో మౌలిక వసతుల కల్పనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయని తెలిపారు. రామరాజ్య నగర్ లోని గొల్లపల్లి నాగేశ్వరరావు మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలో శనివారం విద్యార్థులకు పుస్తకాలు కిట్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనాచౌదరి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాలల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి కట్టుబడి ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులతో పాటు విద్యార్థులను విద్యలో రాణింప చేసే విధంగా కృషి చేయాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. వెనుకబడిన విద్యార్థులను కూడా చదువులో ముందుకు తీసుకురావాలని సూచించారు. కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు చదువుకున్న స్కూలుకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు బుక్స్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ స్కూల్ హెచ్ఎం వివి రవికుమార్, ఎంఈఓ పివి నరసింహారావు, నాయకులు మైలవరపు దుర్గారావు, ఎస్ఎంసి చైర్పర్సన్ ఎం రజిని బిజెపి మండల అధ్యక్షుడు పచ్చిపులుసు ప్రసాద్ బిజెపి నాయకులు టిడిపి నాయకులు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శనివారం 44 డివిజన్ లో శానిటరీ కార్యాలయాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు ఎమ్మెల్యే సుజనా చౌదరి





**విజయవాడ పశ్చిమ జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శానిటరీ కార్యాలయం ద్వారా ప్రజలు పారిశుధ్య సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రకటించారు. అధికారులు 24/7 ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శనివారం 44వ డివిజన్లో సానిటరీ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే సృజనా చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయం, కార్యాలయ సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పారిశుధ్య సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. అధికారులు కూడా ప్రజల నుండి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 44 డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి, జోనల్ కమిషనర్ కీర్తన, ఈఈ సామ్రాజ్యం, శానిటరీ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, మైలవరపు దుర్గారావు, మల్లెపు విజయలక్ష్మి బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ బిజెపి మండల అధ్యక్షుడు పచ్చిపులుసు ప్రసాద్ బిజెపి నాయకులు టిడిపి నాయకులు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుల్లూరులో ఘనంగా అచ్యుతా స్వామి బ్రహ్మోత్సవాలు

### అచ్యుత స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గంగాధరం - నలినమ్మ దంపతులు



**కలువాయి, మే22 (వార్తప్రభ)**: నెల్లూరు జిల్లా కలువాయి మండలం కుల్లూరు గ్రామంలో జరుగుతున్న శ్రీదేవి భూదేవి సమేత అచ్యుత స్వామి బ్రహ్మోత్సవాలో భాగంగా నేటి ఉదయం నిత్యహోమం నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత అచ్యుతా స్వామి శాంతి హోమం, కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణంలో మాదాసు గంగాధరం, నలినమ్మ దంపతులు నిర్వహించారు. అనంతరం బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు మరియు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మండలం లోని అన్ని గ్రామాల నుండి భక్తులు భారీగా పాల్గొన్నారు.



# దూరదృష్టి లేని చోట జనం నేల పాలవుతారు

- రాజకీయాల కోసం ఉద్యమ నేత ముద్రగడను ఉరితీస్తున్నారు
- ముద్రగడ పద్మనాభం గారికి అండగా నిలవండి వారిని అవమానిస్తే రిజర్వేషన్లు వస్తాయా?
- మత్తు వదిలిన రోజున వాస్తవాలు గ్రహిస్తారు
- ఉద్యమ సారధి ముద్రగడను కాపాడుకోలేకపోతే ఆ సామాజిక వర్గ ప్రయోజనాలు ప్రమాదంలో పడతాయి
- వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్



**విజయవాడ పశ్చిమ జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వైఎస్ఆర్సిపి పార్టీ నేత పోతిన వెంకట మహేష్ తన కార్యాలయం నుంచి శనివారం విడుదల చేసిన వీడియోలో ముద్రగడ పద్మనాభ రెడ్డి ని సమర్థిస్తూ వీడియో విడుదల చేశారు. ఈ వీడియో లో ఆయన మాట్లాడుతూదూర దృష్టి లేని చోట జనం నేలపాలవుతారని ముద్రగడ పద్మనాభం కి అండగా వుండి సంఘీభావం తెలియజేయాల్సిన సమయంలో వారిని అవమానిస్తే కాపు సామాజిక వర్గానికి రిజర్వేషన్లు వస్తాయా ఉద్యమ సారధిని,ఉద్యమ నాయకుడ్ని కాపాడకోలేక పోతే ఆ సామాజిక వర్గం ప్రయోజనాలు ప్రమాదంలో పడతాయన్నారు. వాస్తవాన్ని ప్రతీ ఒక్కరూ కూడా గ్రహించాలి ఉద్యమ నాయకులు అరుదుగా పుడతారు రాజకీయ నాయకులు ఈరోజు వస్తారు రేపు వెళ్ళిపోతారు కానీ ఉద్యమ నాయకులు వ్యక్తిగత స్వార్థాన్ని విడిచి కేవలం ఆ సామాజిక వర్గ ప్రయోజనాల కోసం నిరంతరం పోరాటం చేస్తారని వారి పోరాటంలో ఎక్కడా కూడా స్వార్థ ప్రయోజనాలు ఉండవని ప్రతి ఒక్కరు కూడా గమనించాలని సలహా ఇచ్చారు.ఏ సామాజిక వర్గ ప్రయోజనాల కోసం ముద్రగడ పద్మనాభం నిరంతరం పోరాటం చేశారో ఏ సామాజిక వర్గ బిడ్డల భవిష్యత్తు కోసం అయితే బలవడానికి సిద్ధపడ్డారో ఈ రోజున వారి చేతిలోనే ఘోరంగా అవమానించబడడం ఇది నిజంగా చాలా బాధాకరమైన విషయమన్నారు. రాజకీయాల ప్రయోజనం కోసం ఉద్యమ నేత ముద్రగడను ఉరితీస్తున్నారని ముద్రగడ పద్మనాభం కి అండగా నిలవండి వారిని అవమానిస్తే రిజర్వేషన్లు వస్తాయా మత్తు వదిలిన రోజున ప్రతీ ఒక్కరూ కూడా వాస్తవాలు గ్రహిస్తారనిఉద్యమ సారధి ఉద్యమ నాయకుడైన ముద్రగడను కాపాడుకోలేకపోతే ఆ సామాజిక వర్గ ప్రయోజనాలు ప్రమాదంలో పడతాయన్నారు.

# కొడాలి నానీ...... నీ భవిష్యత్తు రాజకీయ సన్యాసమా? క్షమాపణాలా? తేల్చుకో!

- టి.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పొట్లూరి దర్శిత్



**విజయవాడ పశ్చిమ జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చంద్రబాబు నాయుడు కుప్పంలో గెలిచినా, జగన్మోహన్ రెడ్డి ని అధికారం నుంచి దించిన శాశ్వతంగా రాజకీయ సన్యాసం చేస్తానని సవాల్ చేసిన కొడాలి నాని మాట మీద నిలబడాలని టి.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పొట్లూరి దర్శిత్ డిమాండ్ చేశారు. ఇటీవల మాజీ మంత్రి కొడాలి నాని మీడియా ముందు సీఎం నారా చంద్రబాబు నాయుడు పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ గురునానక్ కాలనీ లోని విజయవాడ పార్లమెంట్ కార్యాయలం, ఎన్టీఆర్ భవన్ లో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. సవాల్ విసిరిన కొడాలి నాని మాట మీద నిలబడి రాజకీయ సన్యాసం చేసి, రాష్ట్రం విడిచిపోవాలి లేదంటే క్షమాపణలు చెప్పాలన్నారు. ఈ రెండు ఆప్షన్స్ లో ఏదోకటి తెల్చుకోవాలని హెచ్చరించారు. అటు సవాల్ లో, ఇటు ఎమ్మెల్యేగా ఓడిపోయిన కొడాలి నానికి ఇప్పుడు మీడియా ముందుకు వచ్చి మాట్లాడే హక్కు లేదని పేర్కొన్నారు. కొడాలి నానికి టిడిపి హామీలు గురించి ప్రశ్నించే హక్కు,అర్హత రెండు లేవన్నారు. ఎమ్మెల్యేగా ఓడిపోయిన కొడాలి నాని కి ఏమైనా సమస్యలు ఉంటే, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వద్ద అర్జీ పెట్టుకోవాలని సూచించారు. ప్రతిపక్ష హోదా కూడా రాని పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి కి ఏమైనా సమస్యలు వుంటే సీఎం నారా చంద్రబాబు నాయుడుకి ఆర్జీ పెట్టుకుంటే పరిశీలిస్తారని తెలిపారు. వైసిపి నాయకులు దాడులు చేశారని మాట్లాడం చూస్తే దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా వుందన్నారు.. గతంలో అనేకసార్లు వైసిపి నాయకులు టిడిపి కార్యకర్తలపై దాడులు చేశారు..వాటిని అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏనాడు ఖండించలేదు., పైగా జగన్మోహన్ రెడ్డి ఆ దాడులు పై స్పందిస్తూ వైసిపి అభిమానులకు బిపి రావడం సహజమే అన్నాడు... ఓ ముఖ్యమంత్రి హోదాలో వుండి ఆ విధంగా సమర్థించుకోవటం ఆయనకే చెల్లిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏనాడు టిడిపి కార్యకర్తలను రెచ్చకొట్టే విధంగా మాట్లాడలేదు, ప్రోత్సహించలేదన్న విషయం గ్రహించాలన్నారు. తప్పు జరిగితే నిందితుల్ని శిక్షించే విషయంలో సీఎం చంద్రబాబు నిష్పాక్షపాతంగా వ్యవహరిస్తారని తెలిపారు. మాట తప్పటం మడమ తిప్పటం జగన్ తో పాటు వైసిపి నాయకులకి బాగా అలవాటుగా మారిపోయిందన్నారు. అధికారంలో వున్నప్పుడు రిషికొండ ప్యాలెస్ జగన్ నివాసం వుండటానికి అని చెప్పి..ఇప్పుడేమో టూరిజం కోసం కట్టించామని కొడాలి నాని చెప్పుకోవటం చూస్తే..ప్రజలకి వాళ్ల మోసపూరిత ఆలోచనలు అర్థమవుతున్నాయన్నారు.

# చెల్లెల భర్త పై కత్తి తో దాడి!!!



**మచిలీపట్నం జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చెల్లెల మీద ప్రేమతో చెల్లెల భర్త పై కత్తితో దాడి చేసిన అన్నయ్యలు. మచిలీపట్నం శనివారం ఆదర్శనగర్ రోల్డ్ గోల్డ్ వ్యాపారం చేస్తు నివాసం ఉంటున్నాడు సయ్యద్ అబ్దుల్లా. నిన్న రాత్రి తన భార్యతో జరిగిన చిన్న గొడవ చిలికి చిలికి గాలి వానలా మారి కత్తితో దాడికి కారణం అయ్యింది. సేకరించిన వివరాల ప్రకారం సయ్యద్ అబ్దుల్లా భార్య అన్నకి ఇటీవల బాబు పుట్టటంతో తన అన్న కుమారుని చూడటానికి ఆస్పత్రికి పంపమని భర్త ను అడిగింది. దానికి తన భర్త అంగీకరించకపోవడంతో పుట్టింటి వాళ్ల కు ఫోన్ చేసి చెప్పింది భార్య.పుట్టింటికి పంపించడం లేదని తన అన్నలతో ఎందుకు చెప్పావు అని ఆగ్రహించిన భర్త, భార్యను మందలించాడు. దీనితో కోపద్రకులైన అన్నయ్యలు శుక్రవారం రాత్రి 11 గంటలకు సమయంలో సయ్యద్ అబ్దుల్లాపై కత్తితో దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన అబ్దుల్లా ను చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు మచిలీపట్నం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అబ్దుల్లా భార్య కుటుంబ సభ్యులు చెబుతున్న వాదన దీనికి భిన్నంగా ఉంది. మచిలీపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉచిత కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభం



**ఇబ్రహీంపట్నం జూన్ 22(వార్తా ప్రభ ప్రతినిధి):-** మండల పరిధిలోని కేతనకొండ గ్రామంలో గ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెంగళూరు నుండి విచ్చేసిన స్వప్న రామచంద్రన్ మాట్లాడుతూ మహిళలందరూ ఆర్థికంగా ఎదగాలని, కష్టమైన పరిస్థితుల్లో మరియు అవసరతల్లో ఉన్నప్పుడు ఇతరుల మీద ఆధారపడకుండా జీవించడానికి మంచి నిర్ణయం తీసుకోవాలని, పట్టుదల ఉంటే కానిది లేదని అన్నారు.సర్పంచ్ నళిని ఆశాలత మాట్లాడుతూ ఈ కుట్టు శిక్షణ ద్వారా గ్రామంలో ఎంతోమంది మహిళలు మేలు పొందుతున్నారని తెలిపారు.గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డాక్టర్ మోగులూరి ఎలీషా మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి మరియు కుటుంబ పోషణ కొరకు చేతి వృత్తి నైపుణ్యతను పెంపొందించడానికి ఈ శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.గ్రేస్ మినిస్ట్రీస్ పరిచర్యలను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ మినిస్ట్రీస్ సెక్రటరీ సుమలత, పాస్టర్లు రాజేంద్రప్రసాద్, పాల్, మోజేష్, అబ్రహం, పెద్దలు యోహాను, ప్రభుదాసు, రవి, నాగరాజు, డేవిడ్ రాజు,కుట్టు శిక్షణ టీచర్ మరియమ్మ, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# విజయ డైరీ పాల కేంద్రం ఎదుట రైతులు ధర్నా



**కామారెడ్డి జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కామారెడ్డి మండలం పాత రాజంపేట విజయపాల డైరీ వద్ద తాడ్వాయి మండలానికి చెందిన పాడి రైతులు శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, మూడు నాలుగు రోజుల్లో వచ్చే పాల బిల్లులు సుమారు రెండు నెలలు గడుస్తున్నా రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. వెంటనే ఆ బిల్లులు వచ్చే విధంగా చూడాలని కోరారు. పాల బిల్లులు రాకపోవడంతో కుటుంబ పోషణ భారం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు.

# మునగల పృథ్వి ఆర్థిక సాయంతో నాలుగో రోజు అన్న క్యాంటీన్ నిర్వహణ.



**కైకలూరు జూన్ 22 (వార్తా ప్రభ)** కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ మరియు ఎన్డీఎ కూటమి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట ఉప ముఖ్యమంత్రి గా కొణిదల పవన్ కళ్యాణ్ పదవి బాధ్యతలు తీసుకొన్నా రోజు నుండి కైకలూరు ఎమ్మెల్యే మాజీ మంత్రి వర్యులు కామినేని శ్రీనువాస్ ఆదేశాలు మేరకు అన్న క్యాంటీన్ వద్ద నాలుగవ రోజు అన్నదాన కార్యక్రమం జరగడం అయినది. ఈరోజు దాత మునగల ఆమోజీరావు,శ్రీదేవి చేతుల మీదుగా వారి కుమారుడు పృథ్వి ఆర్థిక సహాయం నిర్వహించడం జరిగింది.కూటమి నాయకులు పృథ్వి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టి నాయకులు కొల్లి వరప్రసాద్(బాబీ) తెలుగుయువత రాష్ట కార్యదర్శి పూల రాజీ,పెరిచర్ల వినయ్ వర్మ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు కమ్మిల్ విఠల్ రావు,కొల్లి వరప్రసాద్ (బాబి) త్రినాథ్, బి కే యం నాని, తోట లక్ష్మీ, ఏఈశ్రీను, ఆర్కే రామకృష్ణ,కోటి నాగరాజు,పెరుగు నాగరాజు,శ్యామల రావు,శివ,రామకృష్ణ,హశ్మం బాలాజీ,తాలూరి అని బాబు గారు

**కైకలూరు జనసైనికులు:**-తులసి సేవ, కటికన జయప్రకాష్, తోట కార్తికేయ, లోకం నాగ దుర్గారావు, గంగులు సుధీర్ ప్రసాద్,యాళ్ల నాగన్న,కమ్మిలి బాజీ,బాషా తదితరులు పాల్గొన్నారు.

# గోనెగండ్లలో టిడిపి నాయకులు సంబరాలు



**గోనెగండ్ల.జూన్ 22.(వార్తాప్రభ ప్రతినిధి ) :** ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి.వి.జయనాగేశ్వర్ రెడ్డి అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శనివారం గోనెగండ్లలో టిడిపి నాయకులు సంబరాలు చేసుకున్నారు.బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షులు బొగ్గ రమేష్ నాయుడు, గోనెగండ్ల మండల ఐటీడీపీ సోషల్ మీడియా అధ్యక్షులు రాంపురం రఫిక్, ఐరన్ బండ ముళ్ళ మా భాష మాట్లాడుతూ ఇకనుంచి రాష్ట్ర అభివృద్ధికి డోకా ఉండదని, పేదల ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని చెప్పారు. వైసీపీ పాలనలో అభివృద్ధికి నోచుకోని ఎమ్మిగనూరు నియోజవర్గంను ఇకపై అభివృద్ధి బాటలో నడిపించడమే తన ధ్యేయంగా పనిచేస్తారని ధీమా వ్యక్తం చేశారు.వైసిపి పార్టీ నేతలు ఓటమిని జీర్ణించుకోలేక ఈవీఎంలు హ్యాక్ అయ్యాయని అనడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని అన్నారు. వైసిపి పార్టీ అధికార మదంతో ఎగిరెగిరి పడినందుకు, అభివృద్ధిని మరిచినందుకు ప్రజలు 2024 సార్వత్రిక ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పారన్నారు.

# పేద ప్రజల సంక్షేమం కోసం లయన్స్ క్లబ్



**మందమర్రి జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్ లో మందమరి లైన్స్ క్లబ్ మరియు కళ్యాణి కానీ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్పెషల్ బి ఓ డి కార్యక్రమం లైన్స్ క్లబ్ డిస్టిక్ చైర్మన్ మరియు ప్రోగ్రాం చైర్మన్ సోతుకు సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గవర్నర్ అనుమండ్ల రాజి రెడ్డి హాజరై మాట్లాడుతూ. మందమరి లైన్స్ క్లబ్ స్థాపించి 13 సంవత్సరాలు, కళ్యాణి కని క్లబ్బు స్థాపించి 3 సంవత్సరాలు అవుతోంది అని ఈ రెండు క్లబ్బులు కలిసి పేద ప్రజలకు చేస్తున్న సేవలను అభినదీస్తూ మరింత సేవ కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని పేర్కొన్నారు.లైన్స్ క్లబ్ గురించి అవగాహన కల్పిస్తూ సభ్యత్వ నమోదును మరింత పెంచాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి సి ఎస్ వెంకటరామిరెడ్డి,దుద్దిల్ల నారాయణ రావు,రీజియన్ చైర్మన్ చెవిటి సుదర్శన్, జేసీ చైర్మన్ ఆడేపు తిరుపతి, డిస్టిక్ చైర్మన్ పోలు శ్రీనివాస్,మందమరి క్లబ్ అధ్యక్షులు ఆగుల్ల తిరుపతి, సెక్రటరీ కొక్కుల మధు,ట్రెజరర్ తవుటం శ్రీనివాస్,కౌట్ల అనిత, సోతుకు రత్న జానకి, కళ్యాణి కానీ అధ్యక్షులు తమ్మిశెట్టి విజయ్ కుమార్, సెక్రటరీ నామిని ముత్తయ్య, ట్రెజరర్ సకినాల శంకర్, డొక్కు శ్రీనివాసరావు, పూసల వెంకటరత్నం, సిహెచ్ సుదర్శన్, తాడికొండ లూథర్, బింగి రాజన్న,ఎక్కేటి రాజమౌళి, కొక్కుల కేదారి,చిప్ప సత్యనారాయణ,ఎండి జాకీర్,ఎండి ఇసాక్, చిదురాల సతీష్ తదితరులు పాల్గొన్నారు,

# పౌర్ణమి సందర్భంగా శ్రీదుర్గమ్మ వారి మహా మండపంలో ధ్యాన యజ్ఞం





**విజయవాడ పశ్చిమ జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రిపై దేవస్థానం నందు శనివారం పౌర్ణమి సందర్భంగా మహామండపం 6వ అంతస్తు నందు 'ధ్యాన యజ్ఞం' ను నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ఆలయ కార్యనిర్వాహనాధికారి కె. ఎస్ రామరావు విచ్చేసి అమ్మవారి ఉత్సవమూర్తికి పూజలు నిర్వహించి ధ్యానయజ్ఞం కార్యక్రమంను ప్రారంభించారు. ధ్యానయజ్ఞం కార్యక్రమంలో భాగంగా ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అమ్మవారి దివ్య క్షేత్రంలో అఖండముగా నిర్వహించారు. అమ్మవారికి పూజలు జరిపి, మహామండపం 6 అంతస్తు నందు ధ్యానయజ్ఞం ప్రారంభం .. కార్యక్రమంను ప్రారంభించి, ఈవో కె ఎస్ రామరావు ధ్యానం యజ్ఞం లో పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభం అనంతరం ఈవో మాట్లాడుతూ ఈ ధ్యాన యజ్ఞం కార్యక్రమం ఈ దేవస్థానం నందు నిర్వహించడం ఇది 2 వ సారి అని, మానవ శరీరమునకు వ్యాయామం లాగా, మనస్సుకు ధ్యానం అవసరమని, ధ్యానం యొక్క విశిష్టత, ఆవశ్యకతను తెలియజేసి ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ ధ్యానం చేసి తమను తాము తెలుసుకోవాలని కోరి, అందుకోసం దేవస్థానం నుండి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగినదని, విశేషముగా ఈ కార్యక్రమం నందు పాల్గొని దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలిపి, ప్రతి ఒక్కరూ ఈ అవకాశమును వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు ధ్యానస్తులు మాట్లాడుతూ అత్యంత మహిమన్వితమైన అమ్మవారి దివ్యక్షేత్రంలో ధ్యానం చేయుటకు అవకాశం కల్పించడం చాలా గొప్ప విషయమని, అందుకు కారణమైన ఆలయ ఈవో గారికి మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. సుమారు 400 మంది పైగా భక్తులు ధ్యానయజ్ఞం నందు పాల్గొన్నారు.



# ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ను కలిసిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి





**విజయవాడ పశ్చిమ జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), అమలాపురం ఎంపి జి.ఎమ్.హరీష్ బాలయోగిలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మర్యాదపూర్వకంగా కలిశారు. జూన్ 24 నుంచి జరగబోయే పార్లమెంట్ సమావేశాలకు తొలిసారి హాజరుకాబోతున్నవీరికి శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం గురునానక్ కాలనీలోని ఎంపి కేశినేని శివనాథ్ నివాసంలో వీరిని కలవటం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ కి కేశినేని శివనాథ్ పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. అనంతరం మంత్రి వాసంశెట్టి ఎంపి కేశినేని శివనాథ్, ఎంపి హరీష్ బాలయోగిని శాలువాతో సత్కరించటం జరిగింది. ఈ సందర్భంగా ఈ ముగ్గురు నేతలు కాసేపు అసెంబ్లీ సమావేశాల విశేషాలతో పాటు, సంఘటిత, అసంఘటిత రంగాల్లో వున్న కార్మికులు, శ్రామికుల అభివృద్ధి కోసం చేయాల్సిన పనుల గురించి చర్చించుకున్నారు.

# రైతు శ్రేయస్సే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం



**కామారెడ్డి , జూన్ 22(వార్తాప్రభ):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా మాట తప్పకుండా అమలు చేస్తుందని, రాబోయే రోజుల్లో బడుగు బలహీనవర్గాలకు రైతులకు మేలు చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని జుక్కల్ నియోజకవర్గ ప్రచార కమిటి అధ్యక్షుడు బొడ్ల రాజు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ. రైతుల్ బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని సీఎం. రేవంత్ రెడ్డి 31వేల కోట్లతో ఏక కాలంలో ప్రతి రైతుకూ రూ. 2లక్షల రుణమాఫీ చేస్తుందన్నారు.

# లేపాక్షి హస్తకళలకు పూర్వ వైభవం తీసుకువస్తాం

- విదేశాల్లో లేపాక్షి షోరూంల ఏర్పాటు చేయాలనే ఆలోచన
- వంద కోట్ల విక్రయాల టర్నోవర్ తో హస్తకళాకారులకు ఉపాధి
- రాష్ట్ర చేనేత జౌళి బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత.







**విజయవాడ పశ్చిమ జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నిర్లక్ష్యానికి గురైన లేపాక్షి హస్తకళలకు పూర్వ వైభవాన్ని తీసుకురావాలనే లక్ష్యంతో దేశవిదేశాలలో లేపాక్షి షోరూంలను ఏర్పాటు చేసి వంద కోట్ల రూపాయల విక్రయ టర్నోవర్ తో హస్తకళాకారులకు జీవనోపాధి కల్పించి ఆధునాతన కళాకృతులను వినియోగదారులకు అందించేల చర్యలు తీసుకోబోతున్నట్లు రాష్ట్ర చేనేత జౌళి బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. లేపాక్షి హస్తకళాకృతులను పరిశీలించేందుకు శనివారం రాష్ట్ర చేనేత జౌళి బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో విజయవాడ గాంధీనగర్ నందు గల లేపాక్షి ఎంపోరియంను సందర్శించి కళాకృతులను పరిశీలించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ గతంలో లేపాక్షి హస్తకళలు ఎంతో ప్రాముఖ్యత గుర్తింపును సంతరించుకున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 లేపాక్షి షోరూంలతో పాటు ఇతర రాష్ట్రాలలో 3 షోరూంలు ఏర్పాటు చేసి హస్తకళాకృతులకు మార్కెట్ సౌకర్యం కల్పించి వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు కళాకారులకు జీవనోపాధి కల్పించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం హస్తకళలకు మార్కెట్ సౌకర్యం కళాకారులకు జీవనోపాధి కల్పించడంలో చూపిన నిర్లక్ష్యం కారణంగా లేపాక్షి షోరూంలో కొంతమేర విక్రయాలు మందగించడం తమ దృష్టికి వచ్చిందన్నారు. సామాన్యుల నుండి అగ్ర స్థాయి వినియోగదారులకు లేపాక్షి ఎంపోరియంలో అవసరమైన కళాకృతులు అందుబాటులో ఉంటాయన్నారు. లేపాక్షి షోరూంలకు పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేందుకు తమ ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ప్రస్తుతమున్న లేపాక్షి షోరూంలను ఆధునీకరిచడంతో పాటు విదేశాలలో తెలుగువారు అత్యధికంగా నివాసముండే ప్రాంతాలలో లేపాక్షి షోరూంలను ఏర్పాటు చేసి కళాకారులను అందుబాటులోకి తీసుకువచ్చి మార్కెట్ సౌకర్యం కల్పించడం ద్వారా వంద కోట్ల రూపాయల టర్నోవర్ లక్ష్యంగా ప్రణాళికను రూపొందించి అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా హస్తకాళాకృతులను రూపొందించేలా హస్తకళాకారులకు నైపుణ్య శిక్షణ అందించే దిశలో అడుగులు ముందుకు వేయబోతున్నామన్నారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో హస్తకళాకారులు ఇప్పటికి హస్తకళలపైఉన్న మక్కువతో ఆర్థిక ఇబ్బందులను తట్టుకునే సైతం కళాకృతులను రూపొందించి మన సంస్కృతి సాంప్రదాయాలకు జీవంపోస్తున్నారన్నారు. అటువంటి వారికి ఉపాధి కల్పించి ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు జీవనప్రమాణాలను మెరుగుపరచేందుకు కృషి చేస్తుందని మంత్రి తెలిపారు. లేపాక్షి షోరూం సందర్శనలో మంత్రి వెంట రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్ ఎం. బాలసుబ్రమణ్య రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం. విశ్వ, లేపాక్షి ఓఎస్డీ ఐవీ లక్ష్మినాథ్, మేనేజర్ ఎం. సురేష్, మార్కెటింగ్ మేనేజర్ శ్రీధరాచార్యులు, సిబ్బంది ఉన్నారు.

# సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరువచేయడంలో కృషిచేయండి

- పదోన్నతి పొందిన వీవీ ప్రసాద్‌కు కలెక్టర్ డిల్లీరావు అభినందనలు



**విజయవాడ పశ్చిమ జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రజలకు చేరువచేయడంలో సమాచార శాఖది కీలకపాత్ర అని.. సమర్థవంతమైన సేవలు అందించి మరింత గుర్తింపు పొందాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సమాచార శాఖలో పదోన్నతి పొందిన వీవీ ప్రసాద్‌కు అభినందనలు తెలిపారు. ఎన్‌టీఆర్ జిల్లా సమాచార, పౌర సంబంధాల కార్యాలయంలో పబ్లిసిటీ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వీవీ ప్రసాద్‌కు ఆ శాఖ అధికారులు ఆడియో విజువల్ సూపర్‌వైజర్‌గా పదోన్నతి కల్పించారు. పదోన్నతి పొందిన వీవీ ప్రసాద్ శనివారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ డిల్లీరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాల అమల్లో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా నిలిచే సమాచార, పౌర సంబంధాల శాఖలో పబ్లిసిటీ అసిస్టెంట్‌గా విధి నిర్వహణలో మంచి ప్రతిభ చూపారంటూ అభినందించారు. జిల్లాలో ముఖ్య ప్రముఖులు, ప్రముఖులు, మంత్రులు, ఉన్నతాధికారుల పర్యటనల్లో సమావేశాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు అందజేయడంతో పాటు మీడియా ప్రతినిధులను సమన్వయపరిచి అటు అధికారులు, మీడియా ప్రతినిధుల మన్ననలు పొందడం అభినందనీయమన్నారు. ఇకపై మరింత సమర్థవంతమైన సేవలందించి జిల్లాకు, సమాచార శాఖకు వన్నె తీసుకొచ్చేందుకు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి పాల్గొన్నారు.

# పదేళ్ల నుండి పందికొక్కుల మెక్కిన వారు కాంగ్రెస్ పై విమర్శలా...?

- బిఆర్ఎస్ ఎమ్మెల్యే 72 వేల మెజారిటీతో గెలిచింది అంటున్నారు
- పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయి 32 వేలకు పరిమితం కాలేదా- కాంగ్రెస్ నేతలు



**కూకట్ పల్లి, జూన్ 22(వార్తాప్రభ):**గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అక్రమాలకు పాల్పడి ప్రజల రక్తం పిలుస్తూ అక్రమ సంపాదనకు తెగబడ్డ బిఆర్ఎస్ నేత అఘోరా దగ్గర ఎంగిలి మెతుకులు తినే సాయి, రాజేష్ రాయ్ లు కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి పై విమర్శిస్తారా అని కె పి హెచ్ బి డివిజన్ కాంగ్రెస్ నాయకులు నాగ మల్లేశ్వరరావు, అరవింద్ రెడ్డి,మేకల మైఖేల్ లు విమర్శించారు. గత పదేళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో అక్రమ సంపాదనకు తెగబడి కోట్లాది రూపాయలు సంపాదించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో బిఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీ నెక్సస్ మాల్ సమీపంలో హౌసింగ్ బోర్డ్ స్థలం లీజుకు తీసుకొని సబ్ లీజుకు ఇచ్చింది మీరు కాదా అని ప్రశ్నించారు.బెస్త సోదరులకు సంబంధించిన ఫిష్ మార్కెట్లో బినామీ పేర్లతో స్టాల్స్ తీసుకొని వారి వద్ద అక్రమంగా వస్తువులు చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. అంబేద్కర్ నగర్ వద్ద టిప్పర్ల వద్ద మామూళ్లు వసూలు చేస్తూ చివరకు రోడ్డు పక్కన నర్సరీలు పెట్టుకునే అమాయకుల వద్ద కూడా అక్రమవాసులు చేసింది టిఆర్ఎస్ నేతలు కాదని ప్రశ్నించారు. సమీక్ష పేరుతో తన క్యాంప్ ఆఫీస్ కు అధికారులను పిలిపించుకొని సమీక్ష చేసిన విషయంలో మా నాయకుడు శేరి సతీష్ రెడ్డి ఎమ్మెల్యే పై విమర్శలు చేస్తే దానిని తట్టుకోలేక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు 72,000 మెజారిటీతో గెలుపొందారని దంబాచాట ప్రచారం చేస్తున్నారని అయితే పార్లమెంట్ ఎన్నికల్లో మీకు వచ్చిన ఓట్లు కేవలం 32 వేలు మాత్రమే కదా? కనీసం డిపాజిట్ కూడా రాలేదు కదా అని అన్నారు. భవిష్యత్తులో బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వం పై నాయకులపై విమర్శలు చేస్తే అఘోర తోపాటు వారి బినామీలైన జన్ను సాయి, రాజేష్ రాయ్ ల అక్రమ దందాల వివరాలతో విలేకరుల సమావేశం పెడతామని హెచ్చరించారు.





మాజీ శాసనసభ్యులు జంగా కృష్ణమూర్తి యాదవ్, ప్రకాశం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ నూకసాని బాలాజీ యాదవ్ మరియు ఏపీ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముప్పసాని రామకృష్ణ యాదవ్, బీసీ నాయకులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ ,పెద్ది బోయిన శ్రీనివాస్ యాదవ్, సింకా శ్రీహరి యాదవ్ లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు యాదవ్ ను ఏపీ సెక్రటేరియట్ లాబీ లో కలిసి అభినందించిన చిత్రం **–వార్తా ప్రభ, అమరావతి**




# పాఠశాల నుంచి పరిశ్రమలపై అవగాహన పెంచాలి



**విజయవాడ పశ్చిమ జూన్ 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచి పరిశ్రమల స్థాపన, వ్యవస్థాపకత తదితర అంశాలపై అవగాహన కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యాశాఖ రెగ్యులేటరీ అండ్ మోనటరింగ్ కమిషన్ మెంబర్ సెక్రటరీ అండ్ సీఈవో ఆచార్య డీ సూర్యచంద్రరావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజమెంట్ విభాగం ఆధ్వర్యంలో 'ఇండియన్ స్టార్టప్స్ – సమస్యలు– సవాళ్లు %–% అవకాశాలు' అంశంపై రెండు రోజుల పాటు జరిగిన అంతర్జాతీయ సదస్సు శనివారం సాయంత్రం ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సభకు ఆచార్య డీ సూర్యచంద్రరావు ముఖ్యఅతిథిగా హజరయ్యారు. ఆయన మాట్లాడుతూ స్టార్టప్స్‌కు సంబంధించి ప్రపంచ వ్యాపితంగా అనూహ్యమైన అభివృద్ధి, మంచి ఫలితాలు కనిపిస్తున్నాయన్నారు. సవాళ్ళు ఉన్నప్పటికీ వాటి సంఖ్య పెరగటం ద్వారా ఆయా దేశాల ఆర్థిక ప్రగతికి అండగా నిలుస్తున్నాయన్నారు. ప్రపంచంలో సిలికాన్‌వ్యాలీ, లండన్, బీజింగ్, ఇజ్రాయిల్‌లోని మరికొన్ని ప్రాంతాల్లో స్టార్టప్స్ చాలా విస్తృతంగా ముందుకు రావటంతో పాటుగా మంచి విజయాలను సాధించినట్లుగా పలు నివేదికలు చెబుతున్నాయన్నారు. వీటికి కారణం అక్కడ బలమైన విద్యావ్యవస్థ ఉండటంతో పాటుగా పాఠశాల స్థాయి నుంచి పరిశ్రమల స్థాపనకు సంబంధించిన మౌలికమైన విజ్ఞానాన్ని అందించటమేనన్నారు. భారతదేశంలో డిగ్రీలో మాత్రమే పరిశ్రమలకు సంబంధించిన అంశాలపై బోధన, అవగాహన ఉంటుందన్నారు. దీనిలో మార్పు తీసుకురావాల్సిన అవసరముందన్నారు. రెండు రోజుల పాటు చక్కని అర్థవంతమైన చర్చ ద్వారా స్టార్టప్స్‌కు సంబంధించి మంచి సమాచార మార్పిడి జరిగిందన్నారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ సంస్థ ఆచార్యులు డాక్టర్ డీ భానుశ్రీరెడ్డి మాట్లాడుతూ స్టార్టప్స్‌కు సంబంధించి యువతలో మరింత అవగాహన తీసుకురావాల్సిన అవసరముందన్నారు. తద్వారా వారిలో మంచి ఆలోచనలను ప్రోత్సాహించాలన్నారు. అంతేకాకుండా ఆ ఆలోచనలు కార్యరూపం దాల్చేందుకు అవసమైన పరిస్థితులను సైతం కల్పించాలన్నారు. ఆ దిశగా విద్యాసంస్థలు మరింత చొరవ చూపాలన్నారు. కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు మాట్లాడుతూ విద్యార్థులకు వారివారి రంగాలకు సంబంధించిన అంశాలపై ఎప్పటికప్పుడు అవగాహన పరిచేందుకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగిన అంతర్జాతీయ సదస్సులో ప్రపంచ వ్యాపితంగా వివిధ ప్రాంతాల నుంచి ప్రముఖులు పాల్గొని తమ పత్రాలను సమర్పించారని వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీజీ డైరెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేష్, సదస్సు కన్వీనర్ అరుణ్‌కుమార్, విభాగాధిపతులు హేమంత్‌కుమార్, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేత



**కామారెడ్డి , జూన్ 22(వార్తాప్రభ):** కామారెడ్డి పట్టణానికి చెందిన ఒక మహిళ పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను శనివారం ట్రేస్ చేసి ఆమెకు అప్పగించినట్లు కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. పట్టణానికి చెందిన స్వప్న అనే మహిళ ఫోను పోగొట్టుకొనగా అట్టి ఫోన్ ను ట్రేస్ చేసి, ఆమెకు అప్పగించినట్లు కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ పేర్కొన్నారు.

# సత్వరమే మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

- ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోండి
- అధికారులకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆదేశం



**శేరిలింగంపల్లి,జూన్ 22 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడ లో గల సాయి ఐశ్వర్య కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ వాసులు కలిసితో పర్యటించి, ఎక్కడ ఉన్నా సమస్యలు అడిగి తెలుసుకునీ నెలకొన్న సమస్యలపై సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా తమ కాలనీలో భూగర్భడ్రైనేజీ,మంచినీటి సరఫరా పూర్తయిన ప్రాంతాల్లో సీసీ రోడ్డులు రోడ్లు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని కోరారు.దీంతో అక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆదేశించారు.స్థానికంగా ఉన్న మురుగు నీటి కాలువ వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవటం జరుగుతుందని,సరైన చర్యలు తీసుకోకపోవటం,శుభ్రం చెయ్యకపోవటం వల్ల తరచూ అనారోగ్య పాలుకావాల్సి వస్తోందని కాలనీ వాసులు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి దృష్టికి తీసుకుని వచ్చారు.కావున తక్షణమే చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరారు.వెంటనే తగు చర్యలు తీసుకోని,మురుగు కాలువ పనులు చేపడాతమని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.అనంతరం తమ కాలనీలో ఉన్న పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్,చిల్డ్రెన్స్ పార్క్, క్రీడా ప్రాంగణం, మరియువిద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గచ్చిబౌలి డివిజన్ కార్పొరోటర్ గంగాధర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పర్చే దిశగా పని చేస్తున్నామన్నారు.పక్కా ప్రణాళికతో భవిష్యత్తులో జనాభాకు అనుగుణంగా మౌలిక సదు-పాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. పెరుగుతున్న జనాభా దృశ్య డ్రెయినేజీ పైప్ లైన్ దయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు.ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకోని రావాలని ప్రజలను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో జి.హెచ్.ఎం.సి,డీఈ విశాలాక్షి,ఏఈ జగదీష్,సాయి ఐశ్వర్య రెసిడెంట్స్ వెల్ఫేర్ అస్సోసిషన్ కమిటీ సభ్యులు,ప్రభాకర్,అమిత్ భరద్వాజ్,భాగ్య లక్ష్మి, నర్సింహా మూర్తి,అశోక్ రాజు,రమణి రామ చంద్ర రావు,విజయ కుమార్,రమణి, సాయి ఐశ్వర్య కాలనీ వాసులు రామ్ చందర్ రావు చిట్టి బాబు మహేష్,ఈశ్వర్,శ్రీధర్,విజయ్, సతీష్ చంద్ర మురళి,అతుల్,మనీష్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు శివ సింగ్,తిరుపతి సీనియర్ నాయకులు,సుధాకర్ రాజేష్,అరుణ్ కృష్ణ బన్నీ,కిశోరె ఈశ్వరయ్య,సతీష్ నర్సింగ్ నాయక్,స్థానిక నేతలు,సాయి ఐశ్వర్య కాలని వాసులు,సభ్యులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన సంఘాన్ని నిర్మిద్దాం

- దళితుల సమస్యల పరిష్కారానికి కృషిచేద్దాం
- కెవిపియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ బాబు,,,,



**నందవరం,జూన్ 22 (వార్తాప్రభ) :** గ్రామ గ్రామాన కెవిపియస్ సంఘాన్ని నిర్మించడం తోపాటు, దళితుల సమస్యల పరిష్కారానికి అంకితభావం తో కృషి చేయాలని కెవిపియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యం డి ఆనంద్ బాబు పిలుపునిచ్చారు. శనివారం నందవరం మండల కేంద్రం లోని అంబేద్కర్ భవన ప్రహరీలో కెవిపియస్ మండల జనరల్ బాడీ సమావేశం ఆ సంఘం జిల్లా నాయకులు సుమాల అంథోని అధ్యక్షతన నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి కెవిపియస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు యస్ దేవసహాయం, యం డి ఆనంద్ బాబు, జిల్లా సహాయ కార్యదర్శి మామిడికాయల రాజు మాట్లాడారు. సమావేశం ప్రారంభానికి ముందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దళితుల సమస్యల పరిష్కారం పట్ల శ్రద్ధ లేని పాలకవర్గాలు మన సమస్యలపై దృష్టి పెట్టాలంటే అనగారిన మన సామాజిక తరగతుల్లో ప్రశ్నించే చైతన్యాన్ని పెంచాలన్నారు. దేశ వ్యాప్తంగా దళితులపై దాడులు, దౌర్జన్యాలు నిత్యకృత్యంగా జరుగుతూనే ఉన్నాయన్నారు. పోరాటల ద్వారా సాధించుకున్న హక్కులు సహితం ఒకొక్కటిగా ధ్వంసం కాబడుతున్నాయన్నారు. సబ్ ప్లాన్ చట్టం ఉన్నా నిధులేమవుతున్నాయో తెలియదు, బతుకు భద్రత కల్పించే అట్రాసిటి చట్టం ప్రకారం అరెస్టైనా స్టేషన్ బెయిలిస్తున్నారు. దళిత వృత్తులు నేటికీ అంటరానితనంను బరిస్తూనే బతుకుతున్నాయని వీటన్నిటికీ మరింత ఐక్యత చైతన్యం పోరాటమే మార్గమన్నారు. అందుకై పల్లె పల్లెనా కెవిపియస్ సంఘం ఏర్పడాలన్నారు. సమావేశం లో నాయకులు నాగప్ప, రాజన్న, జయరాజు, చిన్నరాజు, బొజ్జన్న, డేవిడ్, సురేంద్ర, తిమోతి, సుందర్రాజు, నాగరాజు, షడ్రక్ తో పాటు మరో 30 మంది పాల్గొన్నారు.



**ప్రకాశం జిల్లా గొర్రెలు పెంపకం దారుల సహకార యూనియన్ ఛైర్మన్ పదవికి బొట్లా రామారావు రాజీనామా చేస్తూ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బేబీ రాణి కి రాజీనామా పత్రం అంద చేస్తున్న చిత్రం**

-ఒంగోలు,జూన్ 22 (వార్తాప్రభ) :

# ఎన్నికల కోడ్ ముగిసినందున ఇతర జిల్లాలకు వెళ్లిన తహసీల్దార్లును తిరిగి వారి వారి పాత జిల్లాలకు కేటాయించాలి....

- రెవెన్యూ శాఖామంత్రి కి సచివాలయంలో వినతిపత్రం అందజేసిన ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్...



**అమరావతి, జూన్ 22 (వార్తాప్రభ) :** ఎన్నికల కోడ్ ముగిసినందున ఇతర జిల్లాలకు వెళ్లిన తాసిల్దారుల ను తిరిగి వారి పాత జిల్లాలకు కేటాయించే కార్యక్రమం చేపట్టాలని ఏపీ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ని కోరింది. ఈ మేరకు శనివారం రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు ఆధ్వర్యంలో మంత్రికి వినతి పత్రం సమర్పించడం అయినది. 2024 - అసెంబ్లీ మరియు పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల నిర్వహణ దృష్ట్యా ఎలక్షన్ కమీషన్ వారి ఆదేశాల మేరకు చీఫ్ కమిషనర్ ఆఫ్ లాండ్ అడ్మినిస్ట్రేషన్ వారు రాష్ట్రంలోని దాదాపు 800 మంది తహశీల్దార్లను ఫిబ్రవరి-2024 మాసంలో ఇతర జిల్లాలకు బదిలీపై పంపడం జరిగింది. ఎన్నికల కోడ్ ముగిసేవరకు వీరు అందరూ వారికి కేటాయించిన జిల్లాలలో పనిచేయాలని ఆదేశించారు.అందరూ తహసీల్దార్లు ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు గా దాదాపు గత అయిదు మాసాలుగా పని చేసి, భారత దేశంలోకెల్లా ఆంధ్రప్రదేశ్ లో దాదాపు 82% పోలింగ్ శాతం నమోదు చేయడం, ఒక్క రీపోలింగ్ కూడా రాకుండా ఆయా రిటర్నింగ్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారుల ఆధ్వర్యంలో విజయవంతంగా ఎన్నికల నిర్వహణ చేయడం జరిగింది. అయితే, ఆనవాయితీ ప్రకారం గత దశాబ్దాలుగా సాధారణ ఎన్నికల నిర్వహణ పూర్తి కాగానే, అందరూ తహశీల్దార్లను వారి వారి జిల్లాలకు తిరిగి పంపడం జరుగుతుంది. ఈ విషయమై ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ పక్షాన శనివారం రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ శాఖామాత్యులుని నేడు కలిసి, గత దశాబ్దాలుగా ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం అందరూ తహసీల్దార్లు తిరిగి వారి వారి జిల్లాలకు పంపే ఆనవాయితీ ఉన్నందున, ప్రస్తు తం ఎన్నికల కోడ్ కూడా ముగిసినందున, అందరూ తహసీల్దార్లను తిరిగి వారి వారి పాత జిల్లాలకు బదిలీ చేయాలని రెవిన్యూ శాఖమాత్యులకు ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ పక్షాన నేడు వినతిపత్రం ఇవ్వటం జరిగినది.ఈ సందర్భంగా రెవిన్యూ శాఖమాత్యులు అనగాని సత్యప్రసాద్ స్పందిస్తూ... దీనిపై తక్షణమే ఉన్నతా ధికారులతో, ప్రభుత్వ పెద్దలతో చర్చించి, వెంటనే ఉత్తర్వులు వేలువడేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# సాయిబాబా దేవాలయంలో కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ప్రత్యేక పూజలు



**శేరిలింగంపల్లి,జూన్ 22 (వార్తాప్రభ) :** చందానగర్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ ఫేస్ 2 కాలనీలో నెలకొల్పిన 'శ్రీశ్రీశ్రీ శిరిడి సాయిబాబా వారి దేవస్థానము' 19వ వార్షికోత్సవ సందర్భంగా ఆలయ సేవా సమితి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి.ఈ సందర్భంగా కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలలందరూ జరుగుతున్న వార్షిక మహోత్సవంలో విశేషంగా పాల్గొని స్వామి వారిని సేవించుకొని సాయిబాబా కృపకు పాత్రులు కాగలరని తెలిపారు..

## శక్తివంచన లేకుండా కాపాడేందుకు ప్రయత్నించాం:రమ్య ఆసుపత్రి వైద్యులు అన్నవరం,ప్రభావతి



**కాకినాడ,జూన్ 22 (వార్తాప్రభ) :** గర్భిణీ, శిశువు ప్రాణాలను కాపాడేందుకు చాలా తీవ్రంగా ప్రయత్నించామని అయినా వారు మరణించడం అత్యంత బాధ కలిగించిందని కాకినాడ రమ్య ఆసుపత్రి వైద్యులు పితాని అన్నవరం, ప్రభావతిలు ఆవేదన వ్యక్తం చేశారు. గర్భిణీకి వైద్యం చేయడంలో తమ లోపం ఏమీ లేదని వైద్యులంతా చివరి వరకు ప్రయత్నం చేశారని అయినా అది సాకారం కాలేదంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు.గాంధీ నగర్లో ఉన్న రమ్య ఆసుపత్రిలో వైద్యులు అన్నవరం, ప్రభావతిలు తన ఆసుపత్రిలో వైద్యం నిమిత్తం చేరిన గర్భిణీ, శిశువు మృతి చెందడం పట్ల వారు వివరణ ఇచ్చారు. కాకినాడ రూరల్ కొవ్వాడ గ్రామానికి చెందిన వి.శిరీష ప్రసవ నిమిత్తం గురువారం ఉదయం ఆసుపత్రిలో చేరిందన్నారు. ఆమెకు అన్ని వైద్య పరీక్షలు నిర్వహించగా సాయంత్రంకు నొప్పులు రావడంతో ప్రసూతి గదిలోకి తీసుకు వెళ్ళామన్నారు. మరో 15 నిమిషాల్లో ప్రసవం అయిపోతుందనగా ఆమెకు అధిక రక్త ప్రసరణ, గుండె పని తీరు తగ్గిపోవడం, కాలేయ వంటి సమస్యలు ఒక్కసారిగా రావడంతో ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారన్నారు.

# యోగా ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

- నిజాం కాలేజీ గ్రౌండ్స్ లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి






**హైదరాబాద్,జూన్ 22 (వార్తాప్రభ) :** దేశవ్యాప్తంగా ఘనంగా యోగా దినోత్సవం వేడుకలు జరుగుతున్నాయి.స్థానిక నిజాం కాలేజీ గ్రౌండ్స్ లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతిరోజు యోగా ద్వారా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని అన్నారు. పతాంజలి ఉచిత యోగ శిక్షణ గురూజీలు నూనె సురేందర్ మరియు గారెల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా దినోత్సవం కార్యక్రమాలలో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ తో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. . ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ యోగా మనిషికి ఒక క్రమశిక్షణను, మంచి అలవాట్లను, మంచి నడవడికను, మంచి తేజస్సును, మంచి ఆలోచనలను, ఎంతో చాకచక్యతను వీటన్నిటి కంటే ముఖ్యంగా మంచి ఆరోగ్యాన్ని అందిస్తుందని అన్నారు. క్రమం తప్పకుండా యోగా చేసి అన్ని రోగాలకు దూరంగా ఉండి మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రతినిత్యం పతాంజలి ఉచిత యోగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా గురూజీ గారెల వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ అన్ని రకాల దీర్ఘకాలిక స్వల్పకాలిక వ్యాధులను నయం చేసే శక్తి ఒక యోగాకే ఉందని ప్రతి ఒక్కరు యోగా చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. గురూజీ నూనె సురేందర్ మాట్లాడుతూ ప్రతిరోజు యోగా కార్యక్రమాలు నిర్వహిస్తే పూర్తిగా ఆసుపత్రుల అనవసర ఖర్చులు మొత్తం తగ్గించేయొచ్చు అని అన్నారు. అంటే యోగా చేస్తే ఆరోగ్యంగా ఉండొచ్చు, ఆస్పత్రులకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సినిమా ప్రొడ్యూసర్ ప్రసాద్, నగేష్ నాయక్, గణేష్, రాముడు, మరియు యోగా శిక్షకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సన్నగా ఉన్నవారు బాదంని ఇలా తింటే బరువు పెరుగుతారు..






వార్తాప్రభ ఆరోగ్య చిట్కాలు



బాదంలో ఎన్నో ప్రోటీన్స్ ఉన్నాయి. వీటితో పాటు ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉన్నాయి. దీంతో బరువు పెరగాలనుకునేవారు బాదంని ఎలా తింటే మంచిదో తెలుసుకోండి. మన రోజువారీ ఫుడ్‌లో బాదం చాలా ముఖ్యమైన ఆహారం. ఇందులోని విటమిన్స్ మన బ్రెయిన్, గుండె ఆరోగ్యానికి అవసరమైన ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉన్నాయి. అలాగే బాదం బరువు తగ్గడంలో తోడ్పడుతుంది. దీంతో పాటు.. దీనిని బరువు పెరిగేందుకు కూడా ఎలా తీసుకోవాలో తెలుసుకోండి.

**బాదం బర్ఫీ..** పిల్లల నుంచి పెద్దల వరకూ అందరూ బాదం బర్ఫీలను ఇష్టంగా తీసుకోవచ్చు. సాధారణంగా కొబ్బరి బర్ఫీలు, శనగ బర్ఫీలు ఎక్కువగా తింటాం. అదే విధంగా, బాదంపప్పుని బర్ఫీలుగా చేసుకుని తినొచ్చు. బాదంపప్పుని పౌడర్‌లా చేసి అందులో నెయ్యి, పంచదార, కండెన్స్‌డ్ మిల్క్ కలిపి ఇంట్లో బర్ఫీ తయారు చేస్తారు. దీని వల్ల త్వరగా బరువు పెరుగుతారు.

**బాదం ఖీర్..** బాదం ఖీర్‌ని వేడి, చల్లగానైనా తాగొచ్చు. రెండు కూడా హెల్దీ అండ్ టేస్టీ. ఇందుకోసం పాలని బాగా మరిగించి అందులో బాదంపప్పు పేస్ట్ వేయాలి. కుంకుమపువ్వు, నట్స్, కాస్తా తేనె కలిపి తాగాలి. దీనిని రెగ్యులర్‌గా తీసుకుంటే బరువు పెరుగుతారు.

**బాదం మిల్క్..** బరువు పెరగాలనుకునేవారికి బాదం మిల్క్ గుడ్ ఆప్షన్. మీరు వీటిని సాధారణ టీ, కాఫీ, పాల బదులు తాగొచ్చు. అందుకోసం బాదంపప్పుని కాస్తా ఫ్రై చేసి పొడిలా చేయండి. ఈ పొడిని పాలలో కలిపి తాగండి. లేదా బాదంపప్పుని నానబెట్టి మొత్తగా చేసి పాలలో కలిపి తాగొచ్చు.

**బాదం హల్వా..** హల్వాలో ఎక్కువగా చక్కెర ఉంటుంది. ఇది ఆరోగ్యానికి మంచిది కాదనుకోవద్దు. చక్కెర లేకుండా కూడా హల్వా తయారు చేసుకోవచ్చు. బాదంపప్పు, నట్స్, పాలు కలిపి తీసుకోవచ్చు. బాదంపప్పుని వేడి నీటిలో నానబెట్టి పొట్టు తీసి బాగా గ్రైండ్ చేసి పాలలో కలిపి హల్వా తయారుచేసుకోవాలి. ఇలా రెగ్యులర్‌గా చేస్తే బరువు పెరుగుతారు.

# పిల్లలు నోట్లో వేలు పెట్టుకుంటున్నారా.. మానేందుకు ఇలా చేయండి..





చిన్న పిల్లల్లో చాలా మందికి నోట్లో వేలు పెట్టుకోవడం అలవాటు ఉంటుంది. మరి దీనిని తగ్గించేందుకు ఏం చేయాలో తెలుసుకోండి.సాధారణంగా, రెండు నెలల నుండి మూడు సంవత్సరాల వయసున్న పిల్లలకి వేలు చప్పరిస్తారు. చిన్నతనంలో ఈ అలవాటు మానుకోకపోతే కష్టమవుతుంది. అందుకోసం, కొన్ని టిప్స్ తెలుసుకోండి.

**నీరు తాగడం..** అదే విధంగా, పిల్లలకి నీరు తాగడం అలవాటు చేయాలి. దీని వల్ల వారు ఆ అలవాటుని దూరం చేసుకుంటారు. దీంతో పాటు ఒంటరిగా ఉండనివ్వొద్దు. వారితోనే ఉండండి.

**కాస్తా పెరిగితే..** కొంతమంది పిల్లలు పెద్దయ్యాక కూడా ఈ అలవాటుని కొనసాగిస్తారు. అలాంటప్పుడు దాని వల్ల వచ్చే సమస్యల గురించి మెల్లిగా వారికి అర్థమయ్యేలా చెప్పండి. ఇలా చేయడం వల్ల ఈ అలవాటుని వారు మానేస్తారు.

**టైమ్ టూ టైమ్ ఫుడ్..** పిల్లలకి ఆకలిగా ఉన్నప్పుడే ఎక్కువగా నోట్లో వేలుని పెట్టుకుంటారు. అందుకోసమే వారికి టైమ్ టూ టైమ్ ఫుడ్ ఇస్తుంటే వారికి నోట్లో వేలు పెట్టుకునే అలవాటు తగ్గుతుంది.

**చేదు రసాలు..** కొంతమంది పిల్లలకి ఎంత చెప్పినా కొట్టినా వేలు చప్పరిస్తూనే ఉంటారు. అలాంటివారికి వేపరసం వంటి చేదు రసాలని అప్లై చేయడం చేయాలి. దీంతో వారికి నోటిలో వేలు పెట్టుకోగానే ఆ చేదు తగిలి అలవాటుని మానుకుంటారు.

# త్వరలో కాలనీలలో పర్యటించి ప్రజాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతా - శాసనసభ్యులు అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,జూన్ 22 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ఆలిండ్ ఎంప్లాయిస్ కాలనీ,సుదర్శన్ నగర్ కాలనీలలో గల పలు సమస్యలు మరియు చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల పై కాలనీ వాసులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగినది.ఈ సంధర్భంగాఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఆలిండ్ ఎంప్లాయిస్ కాలనీ మరియు సుదర్శన్ నగర్ కాలనీల లో గత కొన్ని రోజులుగా మంచి నీటి సమస్య ఎదురైనది అని, తక్కువ ప్రెజర్ తో మంచి నీరు వదులుతున్నారు అని కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గాంధీ సంబంధిత అధికారుల తో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య ను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని,మంచి నీటి సరఫరా లో ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలను తీసుకోవాలని,మళ్ళీ పునరావృతం కాకుండా చూడలని,ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించడమే ధ్యేయంగా పనిచేయాలని, ప్రజలకు సరిపడా మంచి నీరు అందించాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.అదేవిధంగా కాలనీలలో నెలకొన్న పలు సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని, కాలనీ లో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరలోనే పూర్తి చేస్తామని, ఆలిండ్ ఎంప్లాయిస్ కాలనీ, సుదర్శన్ నగర్ కాలనీల అభివృద్ది కి శాయాశక్తుల కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.,త్వరలోనే కాలనీల లో పర్యటిస్తామని, నా దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.అన్ని సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తామని,దశల వారిగా అన్ని పనులు పూర్తి చేసి చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. అదేవిధంగా కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,ప్రజలకు స్వచ్ఛమైన,చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని ఎమ్మెల్యే గాంధీ చెప్పడం జరిగినది. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సత్యనారాయణ, సత్యం,జీవరత్నం,శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,రాంరెడ్డి,సాయి రెడ్డి, సుదర్శన్ రెడ్డి,ప్రకాష్, ఉన్నం ప్రసాద్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ కార్యకర్తకు అన్యాయం జరిగినా.. ప్రశ్నిస్తా.. పోరాడుతా - మాజీ మంత్రి కఠారి

**● సామాజిక న్యాయం విషయంలో ఎవరైనా ఒక్కటే.. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎదుర్కొంటా.. అరెస్టులు కైన సిద్ధం.. స్పష్టం చేసిన కఠారి ఈశ్వరకుమార్..**



**గుడివాడ,జూన్ 22 (వార్తాప్రభ) :** నియోజకవర్గంలో అన్యాయం ఎక్కడ.. ఎవరికి.. జరిగిన కఠారి ప్రశ్నిస్తాడనీ పోరాడుతాడనీ మాజీ మంత్రి కఠారి ఈశ్వర్‌కుమార్ స్పష్టం చేశారు. శనివారం స్థానిక భయ్యావారీ వీధిలోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ తన రాజకీయ జీవితంలో ఎవరికీ అన్యాయం జరిగినా.. వారు వైసీపీన లేక టీడీపీన లేదు లేదు వారు బి.సీ.నా లేక ఓ.సీ.నా కాదు ఎస్సీనా అని ఏ రోజు ప్రశ్నించ లేదన్నారు. ముఖ్యంగా ఏ పార్టీ లో నైన సరే.. కార్యకర్తలకు అన్యాయం జరిగితే సహించేదిలేదనీ పునర్ఘటించారు. వైసీపీ అధికారంలో ఉనప్పుడు ముఖ్యంగా కొడాలి నాని మంత్రిగా ప్రమాణం చేసిన రోజు నుండే టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉండాననీ అన్నారు. సాధారణంగా ప్రతిపక్ష పార్టీలు స్పందించాల్సి ఉండగా టీడీపీ నాయకులు ఎవ్వరూ కూడా నోరు విప్పకపోవటం శోచనీయమన్నారు. కొడాలి నాని మంత్రిగా ప్రమాణం చేసిన రోజు రాత్రే టీడీపీ నేత యలవర్తి ఇంటిపై.. కుటుంబ సభ్యులపై కొందరు దాడికి ప్రయత్నిస్తే.. అది నాకు తెలిసి నేను వైసీపీ పార్టీకి చెందిన వాడినైన.. డిఎస్పీని రక్షణ కల్పించాలనీ కోరడం జరిగిందన్నారు. ఇది నిజం కాదనీ యలవర్తి చెప్పమనీ డిమాండ్ చేశారు. స్థానిక తొమ్మిదవ వార్డులో బి.సీ. సామాజిక వర్గం యువతపై షాడో మంత్రి ఆదేశాల మేరకు పోలీసులు అక్రమ కేసు పెడితే.. స్పందించాల్సిన టీడీపీ నాయకులు ఏమయ్యారనీ ప్రశ్నించారు. ఒక దశలో వారినీ అరెస్టుకు సైతం ప్రయత్నిస్తే నేను పోలీస్‌స్టేషన్ లో సైతం అడ్డుకోవడం జరిగిందన్నారు. ఆరోజు ఏ ఒక్క టీడీపీ నాయకుడైన బయటికి వచ్చాడ అంటూ ఎద్దేవా చేశారు. అలాగే గుడివాడ ఆఫీసర్స్ క్లబ్ సెక్రటరీ, పారిశ్రామికవేత్త సుబ్రహ్మణ్యం (టిడిపి) పై వైసీపీ కి చెందిన వ్యక్తులు దాడికి ప్రయత్నిస్తే.. తాను అడ్డుకుంది నిజం కాదా అన్నారు. ఈ ఐదేళ్లు మీరెందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. గుడ్లవల్లేరులో ఒక వైయస్సార్ సీ.పీ. దళిత నాయకుడికి వైద్యపరంగా నష్టం జరిగి ప్రాణాలు కోల్పోతే.. తొలుత రూ.5లక్షలు ఇస్తామని మాటమర్చిన సమయంలో తాను అండగా నిలబడి బాధిత కుటుంబానికి రూ.5లక్షలు ఇప్పించానన్నారు. ఆ విషయంలో తాను మంత్రి హోదాలో ఉన్న కొడాలి నానితో గట్టిగా వాదించానన్నారు. అదే విధంగా గత ఏడాది డిసెంబర్‌లో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు కార్యాలయంపై కొందరు దాడులకు పాల్పడితే వారిపై కేసు కట్టమని సూచించింది తానే అన్నారు. సామాజిక న్యాయం విషయంలో ఎవరైనా మాట్లాడాలంటే సిగ్గుపడాలని ఎద్దేవా చేశారు. అన్యాయం ఎవరికి జరిగిన వారీ పక్షాన నుంచుంటాననీ స్పష్టం చేశారు. గతంలో నాపై ఏడు కేసులు పెట్టారన్నారు. ఈరోజుకు నాపై ఒక్కటి కూడా నిలువలేదన్నారు. ఏ కార్యకర్త కైన అన్యాయం జరిగితే ప్రజాస్వామ్య పద్ధతిలో ఎదుర్కొంటాననీ.. అరెస్టు కైన సిద్ధం అని స్పష్టం చేశారు.

# అల్లు అర్జున్‌తో పూజలు చేయిస్తున్న అల్లు అరవింద్?




తెలుగు సినీ పరిశ్రమలో మెగా కుటుంబానికి, అల్లు అర్జున్ మధ్య హెూరాహెూరీ యుద్ధం జరుగుతున్న సంగతి తెలిసిందే. దీనికి ప్రధాన కారణం ఇటీవలే జరిగిన ఎన్నికలు. అప్పటికే తీవ్రంగా ఉన్న విభేదాలు కాస్తా ఇప్పుడు మరింత తీవ్రస్థాయికి చేరినట్లు ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. సామాజిక మాధ్యమాల్లో బన్నీపై మెగా అభిమానులు తీవ్రస్థాయిలో ట్రోలింగ్ చేస్తున్నారు. వారికి అల్లు ఆర్మీ కూడా అంతే ధీటుగా బదులిస్తోంది. ఈ ప్రచ్ఛన్న యుద్ధం కాస్తా ఆగస్టు 15వ తేదీన విడుదల కావాల్సిన 'పుష్ప2'ను డిసెంబరు ఆరోతేదీకి వాయిదా పడేలా చేసింది. నిప్పు రాజేసిన నంద్యాల పర్యటన అల్లు అర్జున్ కు పుష్ప2 అనేది ఎంతో ప్రతిష్టాత్మకం. అయితే గతంలో కూడా పవన్ కల్యాణ్ గురించి మాట్లాడే సమయంలో 'చెప్పను బ్రదర్' అనడంతో తర్వాత విడుదలైన 'నాపేరు సూర్య నా ఇల్లు ఇండియా' డిజాస్టరైంది. ఆ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకున్న 'పుష్ప2' నిర్మాతలు డిసెంబరుకు సినిమాను వాయిదా వేశారు. ఎన్నికల సమయంలో పవన్ కు అందరూ పిఠాపురం వెళ్లి మద్దతు ప్రకటించి ప్రచారం చేస్తే బన్నీ మాత్రం ట్వీట్ తో సరిపెట్టాడు. అయితే తాను సతీసమేతంగా నంద్యాల వెళ్లి అక్కడి వైసీపీ అభ్యర్థికి మద్దతు ప్రకటించడం నిప్పు రాజేసింది. పవన్ గెలిచిన తర్వాత కూడా బన్నీ ట్వీట్ చేశాడు తల్లి మాట కాదనలేక 'పుష్ప2' వాయిదా పడటం, అట్లీతో చేయాల్సిన సినిమా రద్దవడం, మరికొన్ని కథాచర్చలు జరగకపోవడంలాంటి అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అల్లు అర్జున్ తండ్రి అల్లు అరవింద్ బన్నీ జాతకంలో దోషం ఉందేమోనని పరిశీలింపచేశారంట. దీని ప్రకారం కుటుంబ సభ్యులంతా ప్రత్యేక పూజలు చేయించాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే పూజలతోపాటు హెూమాలు కూడా జరగనున్నాయని బన్నీ సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. అయితే ఈ విషయం తెలుసుకున్న అభిమానులు షాక్ అవుతున్నారు. అల్లు అర్జున్ కు కూడా ఇటువంటి నమ్మకం ఉందా? అని ప్రశ్నిస్తున్నారు. అయితే తన తల్లి అంటే బన్నీకి ఎంతో ప్రేమ. ఆమె మాటను ఎప్పుడూ కాదనలేదు. అందుకే ఆమె పూజలు చేయించాలని నిర్ణయించడంతో కాదనలేక ఓకే చెప్పినట్లు సమాచారం.

# పబ్లిక్‌గా ఆ పని చేస్తూ దొరికిపోయిన బిగ్ బాస్ కంటెస్టెంట్

ఇటీవల కాలంలో ఫేమస్ కావడానికి సోషల్ మీడియాను ఒక సాధనంగా వినియోగించుకున్నారు. ముఖ్యంగా సినీ సెలబ్రిటీలు తమ పాపులారిటీని మరింత పెంచుకోవడానికి సోషల్ మీడియా ఒక ఆయుధంలా మారిందనే చెప్పాలి. సోషల్ మీడియా ద్వారా క్రేజ్ తెచ్చుకున్న వారు చాలామందే ఉన్నారు. తాజాగా ఓ బిగ్ బాస్ నటి తన పాపులారిటీని పెంచుకోవడానికి చేసిన ప్రయత్నం బెడిసి కొట్టింది. ఇలా చేసింది మరెవ్వరో కాదు శివ జ్యోతి. న్యూస్ యాంకర్‌గా ఎంతో మంచి గుర్తింపు తెచ్చుకున్న సావిత్రి.. ఆ తర్వాత బిగ్‌బాస్‌లోకి వెళ్లింది. ఇక సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టీవ్‌గా ఉంటుంది. ఆమెకు యూట్యూబ్ ఛానెల్ కూడా ఉంది. వీడియోలు చేస్తూ.. ఇన్‌స్టాలో రీల్స్, ఫొటోషూట్‌లు చేస్తూ సోషల్ మీడియాలో చాలా యాక్టీవ్‌గా ఉంటుంది. ఈ క్రమంలో తాజాగా శివజ్యోతి హైదరాబాద్‌లోని ఓఆర్ఆర్‌పై రీల్స్ చేస్తూ.. సందడి చేసింది. దీనికి సంబంధించిన వీడియోని సోషల్ మీడియాలో షేర్ చేసింది. అయితే దీన్ని చూసిన వారు శివజ్యోతిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుద్ధుందా మీరు ఫేమస్ అవడం కోసం ఇలా ఔటర్ రింగ్ రోడ్డుపై రీల్స్ చేస్తారా మిమ్మల్ని చూసి ఎంతోమంది కూడా ఇలాంటి ప్రయత్నాలు చేస్తారు.ఎంతోమందికి స్ఫూర్తిగా ఉండాల్సిన మీరే ఇలా చేస్తే ఎలా అంటూ మండిపడుతున్నారు.నలుగురికి ఆదర్శంగా ఉండాల్సిన మీరు ఇలాంటి పిచ్చి పనులు చేయడం ఏంటి అని ప్రశ్నిస్తున్నారు

# ప్రజాదర్బార్ కు రాష్ట్రవ్యాప్తంగా వస్తున్న విన్నపాలు

**● వైసిపి కబ్జాదారుల నుంచి కాపాడాలంటూ వేడుకోలు ● తక్షణమే చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ ఆదేశం**



**అమరావతి, జూన్ 22 (వార్తాప్రభ) :** మంగళగిరి నియోజకవర్గ ప్రజలకోసం మంత్రి నారా లోకేష్ ప్రారంభించిన ప్రజాదర్బార్ కు అనూహ్య స్పందన లభిస్తోంది. ఈ కార్యక్రమం కేవలం మంగళగిరి ప్రజల కోసం నిర్వహిస్తున్నప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి యువనేతకు సమస్యలు చెప్పుకుంటున్నారు. తెల్లవారుజామునుంచే ఉండవల్లిలోనే చంద్రబాబునాయుడు నివాసం వద్ద పెద్దఎత్తున జనం బారులు తీరుతున్నారు. ఎటువంటి ఆంక్షలు లేకుండా ప్రజలు నేరుగా లోకేష్ ను కలిసి తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. రోజరోజుకు ప్రజలనుంచి వస్తున్న స్పందన నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు భావిస్తున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి ఎంతమంది వచ్చినా ఓపిగ్గా వారినుంచి వినతులు స్వీకరిస్తూ యువనేత లోకేష్ భరోసా ఇస్తున్నారు. తమదృష్టికి సమస్యలను సంబంధిత శాఖలకు పంపి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశాలిస్తున్నారు. శనివారం నాడు నిర్వహించిన ప్రజాదర్బార్ లో పెద్దఎత్తున వినతులు వెల్లువెత్తాయి.

**వైసిపినేతల భూకబ్జాల నుంచి కాపాడండి..** అధికారాన్ని అడ్డుపెట్టుకుని వైకాపా నేతలు రాష్ట్రవ్యాప్తంగా భూకబ్జాలకు పాల్పడ్డారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను తమ పేరుపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. దీంతో పలువురు బాధితులు నారా లోకేష్ ను కలిసి తమ కష్టాలను ఏకరువు పెడుతున్నారు. వైసీపీ ప్రభుత్వ అండతో చావలి ఉల్లయ్య తన 16.5సెంట్ల స్థలాన్ని కబ్జా చేశారని, తిరిగి ఇప్పించాలని మంగళగిరి మండలం యర్రబాలెంకు చెందిన ఆలా సాంబశివరావు లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. తమ కుటుంబానికి ఏకైక ఆధారమైన స్థలాన్ని వైసీపీ ప్రభుత్వ అండతో కబ్జా చేశారని, తన స్థలం తిరిగి ఇప్పించాలని కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం లొద్దిపల్లికి చెందిన కురవ మద్దయ్య అనే వృద్ధుడు నారా లోకేష్ ను కలిసి కన్నీటి పర్యంతమయ్యారు. కర్నూలు పట్టణంలో తాను కొనుగోలు చేసి, కోర్టు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న 7.50 సెంట్ల స్థలాన్ని పిట్టం నాగ సుధాకర్ రెడ్డి, పరిగి మాధవి ఆక్రమించారని యువనేతకు విన్నవించారు. పేదిరికంలో ఉన్న తమకు కబ్జాదారులపై పోరాడే శక్తి లేదని, వైసీపీ ప్రభుత్వంలో పలు మార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాగైనా తమను ఆదుకోవాలని కోరారు. అసంపూర్తిగా ఉన్న ఉండవల్లి - రేవేంద్రపాడు రోడ్డు నిర్మాణం పూర్తిచేయాలని, జగన్ రెడ్డి నివాసం ఎదురుగా ఉన్న రోడ్డులో వాహనాలు అడ్డుపెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని, రహదారికి అడ్డుగా ఉన్న ఆక్రమణలు తొలగించాలని వడ్డేశ్వరం, ఉండవల్లి, తాడేపల్లి, కుంచనపల్లి, రేవేంద్రపాడు వాసులు వినతిపత్రం సమర్పించారు. వైసిపి బాధితుల సమస్యలను విన్న యువనేత తక్షణమే స్పందించి.. సదరు ఫిర్యాదులను సంబంధిత శాఖకు పంపి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**కళ్యాణమస్తు పథకం కింద సాయం చేయండి..** తన కుమార్తెకు 'కళ్యాణమస్తు' పథకం కింద ఆర్థికసాయం అందించాలని తాడేపల్లికి చెందిన గోలి వెంకట భావనా రుషి కోరారు. అనారోగ్యంతో బాధపడుతున్న తనకు ఇటీవల శస్త్రచికిత్స నిర్వహించారని, ఇందుకు అయిన ఖర్చును సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజురు చేయించి ఆదుకోవాలని బాపట్ల జిల్లా నల్లూరి పాలెంకు చెందిన కృష్ణమోహన్ విన్నవించారు. మంగళగిరి మండలం నిడమర్రుకు చెందిన కొందరు వ్యక్తులు మద్యం అమ్మకాలకు పాఠశాల విద్యార్థులను వినియోగిస్తున్నారని, దీనిని అరికట్టాలని గ్రామస్థులు వినతిపత్రం సమర్పించారు. భర్త చనిపోయిన తనకు కుటుంబ పోషణ భారంగా మారిందని, ఆర్థిక సాయం అందించాలని తాడేపల్లి మండలం సీతానగరానికి చెందిన కే.నిర్మల, తన కుమారుడికి వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన వికలాంగ పెన్షన్ పునరుద్ధరించాలని యర్రబాలెం గ్రామానికి చెందిన భీమవరపు శ్రీనివాసరావు కోరారు. ఎంసీయే చేసిన తనకు ఉద్యోగం కల్పించాలని మంగళగిరికి చెందిన లీలావతి విజ్ఞప్తి చేశారు. అమరావతి కోసం భూములిచ్చిన తమకు రెండేళ్ల నుంచి కౌలు రావడం లేదని, తిరిగి మంజూరు చేయాలని నిడమర్రుకు చెందిన ఉన్నం నాగరాజు విన్నవించారు. ఆయుష్ పారామెడికల్ ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఏపీఏపీడబ్ల్యూ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఇంజినీర్ ఇన్ చీఫ్, పంచాయతీ రాజ్, విజయవాడ హెచ్ వోడీ కార్యాలయంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 3600 మద్యం దుకాణాల్లో ఔట్ సోర్సింగ్ కింద పనిచేస్తున్న 12వేల మందికి ఆయా ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని ఏపీ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

# 'కల్కి' ట్రైలర్‌పై ఆర్‌జీవీ పజిల్.. గెలిస్తే రూ.లక్ష క్యాష్ ప్రైజ్ కూడా!

**● ప్రభాస్, దర్శకుడు నాగ్ అశ్విన్ కాంబోలో 'కల్కి 2898' ● ఈ నెల 27న ప్రపంచవ్యాప్తంగా మూవీ విడుదల ● ఈ సందర్భంగా శుక్రవారం రిలీజ్ ట్రైలర్ ను విడుదల చేసిన మేకర్స్ ● ఈ ట్రైలర్ చూసి ఎక్స్ వేదికగా దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ ప్రశంసలు ● నెటిజన్లకు ఈ ట్రైలర్‌పై ఒక పజిల్ ఇచ్చిన వైనం**




రెబర్ స్టార్ ప్రభాస్, ప్రముఖ దర్శకుడు నాగ్ అశ్విన్ కాంబోలో రూపొందిన మూవీ 'కల్కి 2898'. ఈ చిత్రం ఈ నెల 27న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా శుక్రవారం మేకర్స్ రిలీజ్ ట్రైలర్ విడుదల చేశారు. ఇక ఈ రిలీజ్ ట్రైలర్‌లో డైరెక్టర్ నాగ్ అశ్విన్ ఓ కొత్తలోకాన్ని ఆవిష్కరించాడనే చెప్పాలి. ఫైనల్ వార్ అంటూ మూవీ మేకర్స్ సినిమా విడుదలకు ఆరు రోజుల ముందు ఈ ట్రైలర్ తీసుకొచ్చారు. తొలి ట్రైలర్ లాగే ఈ రెండో ట్రైలర్ కూడా ప్రేక్షకులను మెస్మరైజ్ చేసేలా ఉంది. ఈ రిలీజ్ ట్రైలర్ లో ప్రభాస్, అమితాబ్ మధ్య ఫైట్ సీన్లు ఆకట్టుకునేలా ఉన్నాయి. ప్రస్తుతం ఈ ట్రైలర్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది.

ఇక ఈ ట్రైలర్ చూసిన దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ మూవీ మేకర్స్‌పై ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ప్రశంసల జల్లు కురిపించాడు. ట్రైలర్ చాలా అద్భుతంగా ఉందంటూ.. నెటిజన్లకు ఈ ట్రైలర్‌పై ఒక పజిల్ ఇచ్చాడు. ఒక సెంటెన్స్ ఇచ్చి అందులో కొన్ని లెటర్స్‌ను మిస్ చేశాడు. ఈ పజిల్‌ను ఎవరైతే ముందుగా ఫిల్ చేస్తారో వాళ్లకి లక్ష రూపాయల క్యాష్ ప్రైజ్ ఇస్తానని పేర్కొన్నాడు. మరి ఇంకెందుకు ఆలస్యం.. ఆ పజిల్‌ను మీరు సాల్వ్ చేయగలరేమో ఒకసారి ప్రయత్నించండి.

**'కల్కి 2898' మూవీకి యూ/ఎ సర్టిఫికెట్**

తాజాగా సెన్సార్ పనులు పూర్తి చేసుకున్న ఈ మూవీకి యూ/ఎ సర్టిఫికెట్ లభించింది. 'కల్కి 2898' మూవీ 3 గంటల 56 సెకన్ల నిడివితో చాలా పెద్ద సినిమాగా రానుంది. అయితే మూడు ప్రపంచాల చుట్టూ తిరిగే ఈ మూవీ మూడు గంటల పాటు ఉండటమే మైనస్ అవుతుందా అన్న కామెంట్స్ కూడా వినిపిస్తున్నాయి. కాశీ, కాంప్లెక్స్, శంబాలా అనే మూడు వేర్వేరు ప్రపంచాల చుట్టూ తిరిగే కథే ఈ 'కల్కి 2898' చిత్రం అని డైరెక్టర్ నాగ్ అశ్విన్ చెప్పిన విషయం తెలిసిందే.

# ప్రజల సమస్యలపై అధికారులు నేరుగా దృష్టిపెట్టాలి: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**గుడివాడ,జూన్ 22 (వార్తాప్రభ) :** స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి కోతిబొమ్మ సెంటర్ వరకు నూతన డ్రైనేజీ నిర్మాణ పనులు జరుగుతుండగా.. నిన్న సాయంత్రం కురిసిన వర్షాలకు తాత్కాలిక డ్రైన్లలో మురుగునీరు రోడ్లపై ప్రవహించడంతో ఆ రోడ్డుపై రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలో ప్రధాన ప్రాంతమైన బస్టాండ్ సెంటర్ రోడ్లపై మురుగునీరు నిలిచి ఉండడంతో ఆ ప్రాంతమంతా దుర్గంధంగా మారింది. మురుగు నీటిలోనే వాహనదారులు ,ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమస్య పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాల్సిందిగా ఫోన్ చేసి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు చెప్పేవరకు వేచి చూడకుండా.. సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అధికారులతో అన్నారు. ప్రజా సమస్యల పరిష్కరించేందుకు అధికారులు చేసే ప్రయత్నాలను.. ప్రభుత్వపరంగానే కాకుండా వ్యక్తిగతంగా తాను, అన్ని విధాలుగా అండగా ఉంటానని ఈ సందర్భంగా రాము అధికారులకు తెలిపారు.

# గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు అమరావతి రైతుల నీరాజనాలు...

**● మందడం శ్రీ వేణుగోపాల స్వామివారి దేవస్థానంలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే రాము...**





**గుడివాడ,జూన్ 22 (వార్తాప్రభ) :** రెండోరోజు అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనేందుకు వచ్చిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు అమరావతి రైతులు ఘన స్వాగతం పలికారు. అమరావతిలోని మందడం గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం వద్ద రాముకు పూల మాలలతో అమరావతి రైతులు జన స్వాగతం పలుకగా.. మంగళ హారతులు ఇచ్చిన మహిళా రైతులు.. విజయ తిలకం దిద్దుతూ రామును ఆశీర్వదించారు. దుర్మార్గుడైన మాజీ కొడాలి నాని అసెంబ్లీలో అడుగుపెట్టకుండా.. చిత్తుచిత్తుగా ఓడించిన ఎమ్మెల్యే మీకు తామంతా రుణపడి ఉంటామని ఈ సందర్భంగా పలువురు రైతులు ఎమ్మెల్యే రాము వద్ద ప్రస్తావించారు. ముందుగా శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో ఎమ్మెల్యే రాము స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు ఇచ్చి.. స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. అమరావతి నిర్మాణంలో తన వంతు సహకారాన్ని తప్పకుండా చేస్తానని.. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు చంద్రబాబు చేస్తున్న కృషిలో తాను కూడా భాగస్వామ్యం అవుతానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. అసెంబ్లీకు వెళ్లే దారిలో విజయీభవ అంటూ పలుచోట్ల ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు అభినందన ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన అమరావతి రైతులు.. ఎమ్మెల్యే రామును శాలువాలతో సత్కరించి.. ఆలింగనం చేసుకుంటూ ఆత్మీయ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ కలిగిన నాయకుడిని పార్టీ కోల్పోయింది



**కృత్తివెన్ను,జూన్ 22 (వార్తాప్రభ) :** శనివారం నాడు తెల్లవారుజామున మండలంలోని నీలిపూడి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వాటర్ యూజర్ ప్రెసిడెంట్ అయిన పుప్పాల చిట్టిబాబు అకాల మరణం చెందిన విషయాన్ని తెలుసుకున్న పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ నీలిపూడి గ్రామానికి విచ్చేసి, పుప్పాల చిట్టిబాబు యొక్క భౌతికకాయానికి పూలమాలలు వేసి, తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపిన పిదప,కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చి,ధైర్యం చెప్పారు. ఆ తర్వాత వీడ్కోలు యాత్రలో పాల్గొని, ఆయన పాడెను మోసి, స్మశానం వరకూ వెళ్లి చిట్టిబాబు కు కన్నీటి వీడ్కోలు పలికారు. పుప్పాల చిట్టిబాబు తెలుగుదేశం పార్టీకి వీర విధేయుడని, నీలిపూడి గ్రామ పార్టీ అధ్యక్షుడిగా సేవలందించాడని, అటువంటి క్రమశిక్షణ కలిగిన ఉత్తమ నాయకుడి సేవలను పార్టీ కోల్పోయిందని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. చిట్టిబాబు యొక్క కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కన్నీటి వీడ్కోలులో, ఎమ్మెల్యే తో పాటు నియోజకవర్గ స్థాయి టిడిపి నాయకులు, మరియు మండల స్థాయి టిడిపి నాయకులు, ఉమ్మడి పార్టీల నాయకులు మరి శ్రేయోభిలాషులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని పుప్పాల చిట్టిబాబుకు అశ్రునివాళులర్పించారు.



**తెలంగాణ యాదవ్ ఆఫీసియల్స్ అండ్ ప్రొఫెసనల్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు (టీజీ ) తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంబీ క్రిష్ణ యాదవ్ జన్మదిన సందర్భంగా శాలువా తో సత్కరించి, రాధాకృష్ణ చిత్రపటాన్ని అందజేసిన యాదవ ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు యల్లావుల చక్రధర్ యాదవ్ మరియు కీర్తి సుధాకర్ యాదవ్, శెట్టి హరికృష్ణ యాదవ్ తదితరులు**
**–హైదరాబాద్,జూన్ 22 (వార్తాప్రభ) :**

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188